vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను
వార్తపత్రిక
జాతీయ తెలుగు దినపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే ఛిన్న బాబు   తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 01   సంచిక : 120   ఆదివారం , మే 31, 2026 ,   పేజీలు -08   వెల : 2 /-

## పట్టణ పేదలకు పెద్దన్న
# రేవంత్ రెడ్డి కానుక

- తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం
- ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
- పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు
- ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన



**హైదరాబాద్,మే 30 :** పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. శనివారం నాడు బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మిగతా2లో...

## మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో
# పోటీచేయను


● ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పుకుంటా... ● లేకుంటే బిఆర్‌ఎస్ రాజకీయాల నుంచి తప్పుకుంటుందా..? ● రైతుల ముసుగులో లబ్ధికి కెసిఆర్ రాజకీయ ఎత్తుగడలు ● ధాన్యం కొరుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం ● కొనకపోతే బిజెపి ఎంపిల ఇళ్లముందు ధాన్యం పోస్తాం ● హరీశ్‌రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు ● మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్ ● మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మే 30 :** తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ధి కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటు ందా అని సిఎం రేవంత్ సవాల్ మిగతా2లో...

## కర్నాటక సిఎల్‌పి నేతగా
# డికె ఏకగ్రీవ ఎన్నిక

- 3న ప్రమాణ స్వీకారానికి పార్టీ నిర్ణయం
- డికెను సిఎల్‌పి నేతగా ప్రతిపాదించిన సిద్దరామయ్య
- నాయకత్వ మార్పు సజావుగా జరిగిందన్న కెసి వేణుగోపాల్



**బెంగళూరు,మే 30 :** కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నికైన డీకే శివకుమార్ జూన్ 3న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఆయన ప్రమాణ తేదీ అధికారికంగా ఖరారైంది. జూన్ 3న కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ మిగతా2లో...

## కాంట్రాక్టర్ల ధర్నాకు బిఆర్‌ఎస్ మద్దతు

- వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్న కెటిఆర్



2లో

## రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్

- ●బలమైన ధూళితో చీకట్లు కమ్ముకున్న పలు జిల్లాలు
- ●భయాందోళనలకు గురైన ప్రజలు



**జయపుర,మే 30 :** రాజస్థాన్ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపో యింది. శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇసుక తుపాను తీవ్ర బీభత్సం సృష్టించింది. థార్ ఎడారి నుంచి వీచిన బలమైన గాలుల కారణంగా ఆకాశమంతా ఇసుక రేణువులు కమ్ముకొని, పగటిపూటే ఒక్కసారిగా చీకట్లు ముసురుకోవడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ముఖ్యంగా పశ్చిమ రాజస్థాన్‌లోని చురు, బీకనీర్, హనుమాన్‌గఢ్, మిగతా2లో...

## మోసపు హామీలతో
# గద్దెనెక్కి దగా

- కాంగ్రెస్ పాలనలో రైతులు మోసపోయారు
- బిజెపి ప్రజల్లోకి వెళితే తప్ప ప్రభుత్వం మేల్కోలేదు
- కేంద్రాన్ని విమర్శించడం తప్ప చేసిందేమీ లేదు
- మీడియా సమావేశంలో మండిపడ్డ కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే 30:** మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా దళారులు, ప్రభుత్వం, రైస్ మిల్లర్ల చేతిలో రైతులు విలవిల్లాడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం చేతకాని తనం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మంత్రులు ఏసీ రూముల్లో గడిపారని.. తమ ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతుల దగ్గరికి వెళ్ళే వరకు మేలుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానం గతంలో ఎలా ఉండేదో ఇప్పుడు అలానే ఉందని మిగతా2లో...

## మధ్యప్రదేశ్‌లో
# ఘోర ప్రమాదం


- ట్రాక్టర్ బోల్తా పడి ఆరుగురు మృతి
- మరో 40మందికి తీవ్ర గాయాలు




**భోపాల్,మే 30 :** మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 50 మంది ప్రయాణికులతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడటంతో ఆరుగురు మరణించారు. 40 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటన మధ్యప్రదేశ్, అనుప్పూర్ జిల్లా, గింద్రి గ్రామ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పడానియా గ్రామానికి చెందిన 50 మందికి పైగా స్థానికులు ఒక మతపరమైన కార్యక్రమం కోసం బిజోరా గ్రామానికి ట్రాక్టర్‌లో మిగతా2లో...

## కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు

● ప్రాజెక్టు మరమ్మత్తులపై ఎందుకీ తాత్సారం ● ప్రభుత్వం తీరుపై బండారు దత్తాత్రేయ విమర్శలు



2లో




(AI-Generated Image)

## గ్రీన్‌కార్డు దరఖాస్తు
# దారులకు ఊరట

- నిబంధనలపై అమెరికా యూటర్న్

**వాషింగ్టన్,మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** శాశ్వత నివాస హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా తమ స్వదేశాలకు తిరిగి వెళ్లాలని ఇటీవల ప్రకటించిన అమెరికా ప్రభుత్వం తాజాగా వెనక్కి తగ్గింది. మిగతా2లో...

## మంత్రాలయం వద్ద
# విషాద ఘటన

- తుంగభద్రలో మునిగి ఐదుగురు గల్లంతు



2లో

# మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను

(మొదటి పేజీ తరువాయి)

విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోడీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇది చెప్పకున్నా బిఆర్ఎస్ తన రాజకీయ లబ్ది కోసం పదేపదే దీనిని వాడుకుందని ఆరోపించారు. ఎపిలో కూడా జగన్ స్మార్ట్ మీటర్లు పెడతానని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇకపోతే మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్లి ధాన్యం కొనుగోలుకు ఒత్తిడి తేవలన్నారు. లేకుంటే తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆక్షేపించారు. కేంద్రంలోని భాజపా సర్కారు వడ్లు సరిగ్గా కొనుగోలు చేయడం లేదు. రాష్ట్రంలో 32 శాతం ధాన్యం మాత్రమే కొంటోంది. ధ్యాన్యం కొనకపోతే భాజపా నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తాం. అంతర్రాష్ట్ర జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ చెబుతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నాం. ఆయన ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. హరీష్ రావు ఇదులకుంట చెరువు అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ మీద ఒట్టేసి.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలన్నారు. గతంలోనూ హరీశ్‌రావు.. వైఎస్సార్ దగ్గరికి వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో నాకు తెలుసు.. కానీ చెప్పను. ఇటీవల పార్టీ మీటింగ్ వదిలేసి ఆయన దిల్లీకి ఎందుకు వెళ్లారు? భాజపా, బీఆర్ఎస్‌లు కలిసి పోటీ చేస్తాయనడంలో అనుమానమే లేదు. సీబీఎస్ఈలో జవాబపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా.. కేటీఆర్ బినామీ సంస్థ. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీదేనని ఆరోపించిన సీఎం అదే ఇప్పుడు పేరు మార్చుకుందన్నారు. 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటాను. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, నాది విజయవంతమైన కాంబినేషన్. మేం అన్ని ఎన్నికలు గెలిచాం. భవిష్యత్తులోనూ విజయం సాధిస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆయనకు మంచి పదవి రావొచ్చు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేనితనం. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే నేను. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవడం లేదని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

# పట్టణ పేదలకు పెద్దన్న రేవంత్ రెడ్డి కానుక

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30-40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజక వర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వానిపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. మరి కొద్ది నెలల్లో ఇక్కడ ఫినిక్స్ సంస్థ 30వేల చదరపు అడుగుల్లో ఈ భవనాన్ని పూర్తి చేసి ఇస్తుందని వెల్లడించారు. బంజారాహిల్స్ సమీకృత భవనంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు , డిఐజి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ - గోల్కొండ కార్యాలయాలు వస్తాయని వీటివలన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు కలుగుతాయన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నమాజ్‌చేసుకుంటున్న ముస్లిం సోదరులకు ఏటా రెండు సార్లు నమాజు కార్యక్రమం నిర్వహించుకునేలా అధికారులను ఆదేశించామని ప్రకటించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. రైతుల దగ్గర నుంచి కేంద్రం నేరుగా కొనదు.. మీ దద్దమ్మ తనం కేంద్రం మీద మోపుతున్నారని మండిపడ్డారు. దొడ్డు బియ్యం పండించే రైతుల పరిస్థితి ఏందని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రైతులతో ఆడుకుంటున్నాయని.. ఈ ప్రభుత్వానికి కాంట్రాక్టులు, కమీషన్లు, భూ దందాల మీద ఉన్న దృష్టి రైతుల మీద లేదని విమర్శించారు. ఆ మంత్రి ఎంత ఈ మంత్రి ఎంత కమీషన్ తీసుకున్నారు.. నేనెంత తీసుకోవాలని చర్చిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశ వ్యాప్తంగా విపరీతంగా ధాన్యం ఉత్పత్తి జరిగిందని.. ఎక్కడ గోదాంలు ఖాళీగా లేవని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 'విదేశాలకు సప్లై చేయాలి అంటే ఫెస్టిసైడ్ వాడ కూడదు. క్షేత్ర స్థాయిలో ఆర్గానిక్ ఫార్మింగ్‌పై అవగాహన కల్పిస్తుందా? రైతుల ఉసురు తీసుకుంటుంది ఈ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమస్య ఎందుకు లేదు. 6 నెలల ముందు గన్ని బస్తాలు తెచ్చుకుంటే ఏమయ్యింది.

ఇక్కడ పండే సన్న బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు సప్లై చేస్తున్నారు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. తక్కువ ధరకు ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చి ఇక్కడ నాశి రకం సన్న బియ్యాన్ని పేద ప్రజలకి అందిస్తున్నారు. పేదలను, రైతులను మోసం చేస్తున్నారు. అందరికీ కేంద్రాన్ని విమర్శించడం అలవాటు అయింది. ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణ నుంచి కేంద్రం తీసుకుంది. ఈ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని అనుకుంటుంది. ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలని ప్రధాని పదేపదే చెపుతున్నారు. ధాన్యం సేకరణపై కేంద్రం గతంలో 9 సార్లు పొడిగింపు ఇచ్చింది. ఎప్పుడూ ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయలేదు. రైస్ మిల్లర్లతో కుమ్మక్కు అయ్యారు. గతంలో బీర్ఎస్ అదే పని చేసింది. కేంద్రం ఇప్పటి వరకు ఇచ్చిన కోటను పూర్తి చేయలేదు. 52.24 లక్షల మెట్రిక్ టన్నులు కేంద్రంతో ఒప్పందం జరిగింది. ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు.

# కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

వేణుగోపాల్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సీఎల్‌పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నికైన అనంతరం మీడియాతో ఆ వివరాలను కేసీ వేణుగోపాల్ పంచుకున్నారు. సీఎల్‌పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చెప్పారు. డీకే పేరును కాంగ్రెస్ అధిష్టానం సూచించగా, తొలుత సిద్ధరామయ్య, ఆ తర్వాత పరమేశ్వర ఆయన పేరును సీఎల్‌పీ సమావేశంలో ప్రతిపాదించారని, ఏకగ్రీవంగా దీనికి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని వివరించారు. ముఖ్యమంత్రి మార్పు కాంగ్రెస్ పార్టీకి సమస్య అవుతుందని అంతా భావించారనీ, అయితే తమదంతా ఒక కుటుంబమని, అంతా ఏకగ్రీవంగా ఈ ఎన్నికను ఆమోదించడం పార్టీకి గర్వకారణమని అన్నారు. 2028లోనూ నాయకులందరికీ సపోర్ట్‌తో కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అదికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలతో సిద్ధరామయ్య ఈనెల 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్యకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇదిలావుంటే అంతకుముందు కర్ణాటకలో నాయకత్వ మార్పు ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది. మరోవైపు జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఇందుకోసం బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది. తాజాగా సీఎల్పీ నేతగా ఎన్నికైన డీకేఎస్.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని కోరనున్నారు. పరిశీలకులుగా కెసి వేణుగోపాల్,జైరాం రమేశ్ హాజరయ్యారు.

# రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్

(మొదటి పేజీ తరువాయి)

గంగానగర్ జిల్లాలపై ఈ తుపాను ప్రభావం తీవ్రంగా చూపింది. చురూ పరిసర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో భీకరమైన ఈదురు గాలులు వీచాయి. భారీ ఎత్తున లేచిన ఇసుక మేఘాలు యావత్ ప్రాంతాన్నీ చుట్టేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తీవ్రమైన ఇసుక తుపాను ముగిసిన వెంటనే వాతావరణం చల్లబడింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ, అంతకుముందు సంభవించిన ఇసుక తుపాను సృష్టించిన బీభత్సం వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అంతకుముందు శుక్రవారం కూడా రాజధాని జైపూర్‌లో ఇలాంటి భీకర వాతావరణమే కనిపించింది. నిన్న ధోల్‌పూర్ జిల్లాలో అత్యధికంగా 5.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో మారుతున్న ఈ వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. జైపూర్‌లోని వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లో ఈ తరహా ఇసుక తుఫానులు, ఈదురు గాలులతో కూడిన వాతావరణం మరో నాలుగైదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇసుక తుఫాన్ కారణంగా రోడ్లు, వీధులు, హైవేలపై మొత్తం చీకటి కమ్మేసింది. బికనీర్ నగరం మొత్తం ఇసుక పొగతో నిండిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. స్థానికులు ఇళ్లు నుంచి బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. ఇసుక దుమ్ముతో కూడిన గాలులు తీవ్రమవడంతో ఆ ప్రాంతంలో స్థానికులు భయంతో వణికిపోయారు. ఇసుక తుఫాన్ , తీవ్రమైన గాలులతో నగరంలో సాధారణ జన జీవనం ఒక్కసారిగా స్థంభించిపోయింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కు నిలిచిపోయింది. షాపులు మూసివేశారు దుకాణదారులు. కొన్నిచోట్ల చెట్లు విరిగిపడ్డాయి.

# మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

బయల్దేరారు. వీరంతా వెనుక ట్రాక్టర్‌లో ఉన్నారు. ఈ క్రమంలో గింగ్రి గ్రామం వద్దకు రాగానే ట్రాక్టర్ ట్రాలీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ట్రాక్టర్‌లోని వారంతా ట్రాలీ కింద చిక్కుకుపోయారు. ఒకరిమీద ఒకరు పడిపోయి, తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాద తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఈ ఘటనలో ఆరుగురు మరణించగా, 40 మందికిపైగా గాయపడ్డారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. స్థానికులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. వీరిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. బాధితులకు చికిత్స కొనసాగుతోంది. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. మరోవైపు ఈ ప్రమాదంపై మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల సాయం ప్రకటించారు. క్షతగాత్రులకు తగిన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# గ్రీన్‌కార్డు దరఖాస్తుదారులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఆ నిబంధన అందరికీ వర్తించదని, దరఖాస్తును బట్టి ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాజాగా ప్రకటించింది. తాత్కాలిక వీసాలపై ఉన్నవారు గ్రీన్ కార్డ్ పొందాలంటే తమ స్వదేశంలోనే దరఖాస్తు చేసుకోవాలని గత వారం అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ప్రకటనతో హెచ్1బీ వీసాదారులు, విదేశీ విద్యార్థులు, తాత్కాలిక ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీనిపై తాజాగా డీహెచ్ఎస్ వివరణ ఇచ్చింది. ఈ నిబంధన ఎప్పట్నుంచో ఉందని, ఇమిగ్రేషన్ అధికారులకు తమ విచక్షణాధికారాన్ని గుర్తు చేయడానికే గత వారం తాము మార్గదర్శకాలు విడుదల చేశామని తెలిపింది. రఖాస్తుదారుడి పరిస్థితులు, ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ ప్రయోజనాల వంటి అంశాలను పరిశీలించి అతడు అమెరికాలో ఉండాలా, స్వదేశానికి వెళ్లాలా అనే విషయంపై ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని డీహెచ్ఎస్ తెలిపింది.

# కాంట్రాక్టర్ల ధర్నాకు బిఆర్ఎస్ మద్దతు

**హైదరాబాద్,మే 30 :** హైదరాబాద్ నగరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ.. కాంట్రాక్టర్ల సమస్యలు, హామీల అమలు తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..'కేసీఆర్ హయాంలో అధికారులకు స్వేచ్ఛనిచ్చి పని చేయమని చెప్పారు. ఒక్కో విద్యార్థి మీద ప్రత్యేక దృష్టి పెట్టి తొమ్మిదిన్నర ఏళ్ళు చదివించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారు. రేవంత్.. పేమెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుడతారా అని సీఎం అంటున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుట్టరని తెలుసు.. 30నెలల్లో కూడా పిల్లలు పుట్టకుంటే ఏమంటారు? కాంట్రాక్టులన్నీ సీఎం బామ్మర్దికి, మంత్రి పొంగులేటి కొడుకుకు వస్తున్నాయి. ముఖం బాగాలేక అద్దం పగుల కొట్టినట్లు ఉంది పరిస్థితి . కేసీఆర్ అప్పుల పాలు చేశారు అంటున్నాడు. కేసీఆర్ అప్పు చేసి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ఢిల్లీకి పోదాం.. జీవో నెంబర్ 17 రద్దు అయ్యేవరకు పోరాడుదాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. సెక్యూరిటీ లేకుండా రోడ్డు మీదకు రండి.. మీకు పరిస్థితి తెలుస్తుంది. మళ్ళీ 2028లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది' అని కేటీఆర్ అన్నారు.

# కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు

**పెద్దపల్లి,మే 30 :** లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విమర్శించారు. ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దత్తాత్రేయ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం నీరు లేకపోవడం ఆందోళనకర విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన సాగునీటిని అందించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని దత్తాత్రేయ పేర్కొన్నారు.

# మంత్రాలయం వద్ద విషాద ఘటన

### - తుంగభద్రలో మునిగి ఐదుగురు గల్లంతు

**కర్నూలు,మే 30 :**మంత్రాలయం వద్ద విషాదం చోటుచేసుకుంది. తుంగభద్ర నదిలో ఈతకు వెళ్లిన ఐదుగురు గల్లంతయ్యారు. హైదరాబాద్‌కు చెందిన యువన్ చంద్ర (5), సతీష్ (35), మంత్రాలయంకు చెందిన రాఘవేంద్ర (25), ధను (23), ఉరవకొండకు చెందిన సంధ్య (22) నదిలో గల్లంతైన వారిలో ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రాలయంలోని ఓ ఇంట్లో జరిగిన సత్యనారాయణ స్వామి పూజకు హాజరైన బంధువులు, పూజ అనంతరం సమీపంలోని తుంగభద్ర నదికి వెళ్లి ఈతకు దిగినట్లు సమాచారం. నీటి లోతు అంచనా వేయకపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలుస్తోంది. ఘటనలో ఆదోనికి చెందిన అపర్ణ సురక్షితంగా బయటపడినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారిని గుర్తించేందుకు పోలీసులు, మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు ఒక మృతదేహం లభ్యమైనట్లు సమాచారం. గల్లంతైన మిగతా వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# విజయవాడ హైవేపై ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధం.. 36 మంది ప్రయాణికులు సేఫ్



**నల్గొండ జిల్లా,మే 30 :** నల్గొండ జిల్లాలో ఓ ప్రైవేటు బస్సు దగ్ధమైంది. చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామ శివారులో హైదరాబాద్-విజయవాడ ప్రధాన రహదారిపై ఓ ప్రైవేటు టావెల్స్ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఇది గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును పక్కకు ఆపి, ప్రయాణికులను అప్రమత్తం చేశారు.దీంతో బస్సులోని 36 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. అయితే లగేజీ మొత్తం కాలిపోయింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడిపించండి

- నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు
- నూతన ట్రాఫిక్ సిఐ శంకరయ్యను సన్మానించిన సర్పంచులు




**వార్త పత్రిక షాద్ నగర్ మే30:** ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడిపించేందుకు ప్రజలందరూ కృషి చేయాలని ట్రాఫిక్ సిఐ శంకరయ్య సూచించారు. శనివారం షాద్ నగర్ ట్రాఫిక్ సిఐ శంకరయ్యను ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్, దేవుని బండ తండా సర్పంచ్ శ్రీను నాయక్, ప్రజాపక్షం షాద్ నగర్ పిసి ఇన్చార్జ్ దన్నారం రమేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ శంకరయ్య మాట్లాడుతూ వాహనదారులు, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే వాహనాలను నడిపించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలకు సర్పంచులుగా ఉన్న ప్రజాప్రతినిధులు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. గతంలో షాద్ నగర్ సిఐ విధులు నిర్వహించిన శంకరయ్య.. అప్పుడు చేసిన సేవా కార్యక్రమాలతో పాటు ప్రజల్లో పొందిన విశ్వాసాన్ని ఒక్కసారి నెంబర్ వేసుకున్నారు. లా అండ్ ఆర్డర్ పై శంకరయ్య సార్ కు ఉన్న అవగాహనను ఒకసారి నెమరు వేసుకున్నారు. అదే తరహాలో ట్రాఫిక్ పై పూర్తిస్థాయిలో అవగాహన కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎక్కడ ట్రాఫిక్ సమస్య ఉన్న తన పరిస్థితి తీసుకు వస్తే పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. త్వరలోనే ట్రాఫిక్ పై ప్రజలకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

# రైతుల దాన్యం తరలింపులో పోలీసుల విశేష సేవలు

- కేంద్రాలకు లారీలను పంపించి రైతులకష్టాలకు చేయుత నిచ్చె,,,
- హర్షంవ్యక్తం చేస్తున్నపలు గ్రా మాల రైతులు,,,రైతుసేవా ఇంచార్జి మోరెబిక్ష పతి



**ములుగు జిల్లా క్రైం ప్రతినిధివార్తపత్రిక మే 30 :** కేంద్రాల్లో దాన్యంనిలువలు ఉండటం చూసి తాడ్వాయి పోలీసు అధికారులు జగదీష్ గౌడ్,,మధుకర్ ఎస్సైలు లారీ ల యజమానులతో మాట్లాడె ను,మండలంలోని కాటాపురం ఏరియలోని కేంద్రాలకు లారీ లు పంపించెను ఈక్రమంలో రైతులకు కొంతమేరకు ఊరట లభించింది, అడపా,దడపా వర్షంలు కురుస్తున్నాయి కేంద్రముల్లో వర్షంనీరు చేరుతుంది బస్తాలపై బర్కాలు కప్పినప్పటికి నీరునిలుస్తుందనిరైతులు ఆవేదన చెందుతున్నరు,ఈవి షయాన్ని తెలుసుకున్న ఎస్సై లు జగదీష్ గౌడ్, మధుకర్ రంగంలోకి దిగారు లారీల యజమానులతో మాట్లాడి పంపించారు, కొంతమేరకు దాన్యంబస్తాలు లారీల్లో తరలి మార్కెట్ కు వెల్లాయి, ఇద్దరు ఎస్సై ల సేవలు హర్షదాయక మని తెలిపారు రైతుసేవా ఇంచార్జి మోరెబిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు, కాటాపురం పరిదిలోని ఎనిమిది గ్రామపంచాయితీలు దానిపరిదిలోని మరొక పదిగ్రామాలు 180 మంది రైతులు ఉన్నారు ఒకొకరైతు 50 బస్తాలు, 150, 250,బస్తాలు,,500బస్తలు ఈవిధంగా బస్తాలను కేంద్రానికి తరలించారు నెలరోజులుగ నిల్వ ఉన్నాయి ఎస్సైలు చొర తీసుకుని మార్కెట్ కు తరలీం చి సేవలందించారు ఎస్సైలు వారి సిబ్బంది గ్రామాలలో పర్యటించి పనులుచేయించారు బిక్షపతి కూడ హర్షంవ్యక్తం చేశారు, సింగిల్ విండొడైరెక్టర్ కాయితిలింగాచారీ సైతం అభినందనబ తెలుపారు, ఇంకా చాలా బస్తాలు కేంద్రాలలో ఉన్నవి వాటినికూడ తరలించె విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు,

# భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ



**కోరుట్ల :** ఈ రోజు భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో మొన్న గురువారం బక్రీద్ రోజున కొందరు హిందు వ్యతిరేకులు గోమాత కాళేబరాలు జాతీయ రహదారిపై ఉన్న లక్ష్మీనారాయణ స్వామి దగ్గర పడవేయడం జరిగింది దీని గురించి పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తిరుమల వాసు జిల్లా నాయకులు సుదవేని మహేష్ బీజేవైఎం నాయకులు కళల సాయి చందు మైనార్టీ నాయకులు మీా అక్మల్ లు మాట్లాడుతూ శాంతి యుతంగా ఉన్న కోరుట్ల పట్టణంలో మత విద్వేషాలు సృష్టించడం కోసం హిందువుల మనోభావాలను దెబ్బతీయడం కోసం కొందరు హిందు ద్రోహులు ఇలాంటి పని చేసారని వారిని వెంటనే శిక్షించాలని దిని వెనుక ఉన్నవారిపై సమగ్ర విచారణ జరిపి బద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఈ సంఘటన పై హిందు సంఘాలు బీజేపీ తప్ప కాంగ్రెస్ కానీ దీ=ా కానీ స్పందించక పోవడం శోచనీయం అని హిందువుల ఓట్లు తప్ప హిందువుల సమస్యలు పట్టవా అని విమర్శించారు ఇక ముందట ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని పత్రిక సమావేశం అనంతరం కోరుట్ల పోలీస్ స్టేషన్లో లిఖిత పూర్వకంగా ా× గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్లపెల్లి సాగర్ ఎర్ర రాజేందర్ మ్యాకాల గణేష్ మడవేని నరేష్ తులసి కృష్ణ గిన్నెల శ్రీకాంత్ బెక్కం అశోక్ మైదం సత్యనారాయణ రాధారపు సత్యనారాయణ ఉప్పులూటీ రాఘవులు ఓం ప్రకాష్ తల్లపెల్లి శ్రీనివాస్ మామిడి మల్లేష్ రెడ్డి ధమ్మా సంతోష్ కముటాం శ్రీను తైదల ప్రశాంత్ చిట్యాల రాజేందర్ దామ శ్రవణ్ నారవేని విజయ్ బాల్క
ప్రేమసాగర్ పాల్గొన్నారు.

# అహంకారులకు ములుగు ప్రజలు కర్రు కాల్చి వాత పెడుతారు

- చరిత్ర చెప్పిన పవిత్ర పాఠం
- దరావత్ దేవా నాయక్ టీడీపీములుగు జిల్లా నాయకులు



**ములుగు జిల్లా (ప్రతినిధి)వార్త పత్రిక :** ములుగు గోదావరి పరివాహక ప్రాంతం ప్రజలు ఎంతో శాంత మూర్తులు పేదలపై ప్రేమ కురిపిస్తారు రాజకీయాల్లో అవకాశం ఇచ్చి గెలిపిస్తారు .డబ్బు సంపాదించాము ఎవరినైనా కొనగలం అనే వారికి సమయం వచ్చినప్పుడు ఓటుకు అమ్ముడు పోకుండా కర్రు కాల్చి వాత పెడుతారు .ఇది ఇక్కడి ప్రజలు నైజం ఇక్కడ రాజకీయాల్లో ఎదిగిన వారు ఎవ్వరూ పెద్దగా మొదట సంపన్నులు కారు జగన్ నాయక్ చందు లాల్ పోడెం వీరయ్య చేర్ప భోజారావుతో పాటు ప్రస్తుత నాయకత్వం కూడా అదేబాటనుండి గెలిచి ఎదిగిన వారే ఇప్పుడు నేను కోటీశ్వర్ అని గర్వ పడుచున్నారు ఇక్కడనుండి ఎదిగిన వారు ఎవరు అహం కారులుగా మారినా ప్రజలు గమనిస్తారు కర్రు కాల్చి వాత పెడుతారు కొందరు సన్ స్ట్రోక్ తో నామా రూపాలు లేకుండా పోయారు వారు మంత్రిగా పని చేసి సంపాదించినా వారే అహంకారం తలకెక్కితే అధోగతి తప్పదు అని ప్రజలు నిరూపించారు
అంతే కాకుండా ములుగు జిల్లా నుండి మంత్రిగా పని చేసిన వారుగాని వారి వారసులను రాజకీయాల్లో లేకుండా ప్రజలు తరిమి కొట్టారు రాబోయే ఎన్నికల్లో అదే తీర్పు ప్రజలు ఇస్తారని దేవా నాయక్ తెలిపారు
పైన చెప్పిన వారికి సన్ స్ట్రోక్ తగిలి పోయారు వీరికి మహిళల స్ట్రోక్ తగిలి పోతారు గతంలో బాలికలను హత్యచేసి పాపం చేసినవారు బాలికకు అన్యాయం జరిగితే సమర్థించే వారు కనుమరుగు కావడం తథ్యం.
అని చరిత్ర నిరూపించింది

# షాద్‌నగర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీఐ శంకరయ్య

- శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు, మహమ్మద్ అఫ్సర్, ఆకుల మల్లికార్జున్ తదితరులు



**వార్త పత్రిక షాద్ నగర్ మే 30:** షాద్‌నగర్ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలినూతన ట్రాఫిక్ సీఐ శంకరయ్యకు సీనియర్ జర్నలిస్టుల శుభాకాంక్షలు తెలిపారు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని షాద్‌నగర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ట్రాఫిక్ సీఐ శంకరయ్యను సీనియర్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు, మహమ్మద్ అఫ్సర్, ఆకుల మల్లికార్జున్ తదితరులు సీఐ శంకరయ్యకు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా... షాద్‌నగర్ పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.?? ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు, రోడ్లపైనే ఏర్పాటు చేస్తున్న పార్కింగ్‌లు, అనధికార ఆటో స్టాండ్‌లు, ప్రధాన చౌరస్తాలలో ట్రాఫిక్ రద్దీ వంటి సమస్యలను సమర్థవంతంగా నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు.?? గతంలో షాద్‌నగర్ లా అండ్ ఆర్డర్ విభాగంలో పనిచేసిన అనుభవం శంకరయ్యకు ఉండటంతో స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితులైన శంకరయ్య తన అనుభవంతో ట్రాఫిక్ వ్యవస్థను మరింత మెరుగుపరుస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుని షాద్‌నగర్‌ను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు, మహమ్మద్ అఫ్సర్, ఆకుల మల్లికార్జున్ తదితరులు నూతన ట్రాఫిక్ సీఐ శంకరయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన సేవాకాలం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఫోటో క్యాప్షన్: షాద్‌నగర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీఐ శంకరయ్యను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సీనియర్ జర్నలిస్టులు డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు, మహమ్మద్ అఫ్సర్, ఆకుల మల్లికార్జున్
తదితరులు.

## ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై మహమ్మద్ రహూఫ్‌కు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు




**జగిత్యాల జిల్లా :** పోలీస్ శాఖలో సుమారు 37 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించి, ప్రస్తుతం జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఎస్సై మహమ్మద్ రహూఫ్ గారిని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగం అనేది కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత అని, ఆ బాధ్యతను మహమ్మద్ రహూఫ్ గారు విజయవంతంగా నిర్వర్తించారని ఎస్పీ గారు తెలిపారు. విధి నిర్వహణలో ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు .ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం అని పేర్కొన్న ఎస్పీ గారు, ఇకపై కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆరోగ్యవంతమైన, ఆనందభరితమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సైదులు ,సిబ్బంది పాల్గొని మహమ్మద్ రహూఫ్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.

## సింగిల్ విండో ( రైతు సహకార సొసైటీ ) చైర్మన్ మేడారం ప్రాంతం యూత్ కే ఇవ్వాలి

- యూత్ జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ సొలం రాంబాబు డిమాండ్



**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :** తాడ్వాయి మండలం ప్రాథమిక రైతు సహకార సొసైటీ చైర్మన్ పదవి మేడారం బెల్ట్ ( ప్రాంతం ) కు చదువుకున్న యూత్ కే ఇవ్వాలి అని యూత్ జేఏసీ రాష్ట్రకో కన్వీనర్ సొలం రాంబాబు డిమాండ్ చేశారు ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ఉండే మండలంలో జనాభా 97శాతం వ్యవసాయం కుటుంబం లు ఉన్నారు అని అందులో రైతులకు చదువుకున్న యూత్ కు అవకాశం ఇవ్వాలి అని మేడారం ప్రాంతంలో పంటలు ఎక్కువ పండుతున్నాయి అని వ్యవసాయం గురించి తెలియని దొంగలకు పదవులు ఇస్తే పంట రుణాలు ఇవ్వరు అని యూరియా బస్తాలు వేరే రాష్ట్రాలకు అమ్ముకొని మండలం రైతులకు అన్యాయం చేస్తారు అని తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బుద్ధి చేస్తారు అని అన్నారు

## పంట అవశేషాలు కాల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ కి వినతి

- నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్



**వార్త ప్రతిక :-మహబూబాబాద్ :** పంట అవశేషాలను కాల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి వినతిపత్రం అందించారు
మహబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శబరీష్ ని మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కల్సి పూల మొక్క అందించి,వ్యవసాయ శాఖ అవగాహన కల్పించినప్పటికీ కొంత మంది రైతులు తమ పంట అవశేషాలను కాల్చడం వలన భూమి భూసారం దెబ్బతిని దిగుమతి రాకపోగా, మంటలతో పక్కనే. ఉన్న. జామాయిల్,ఆయిల్ ఫామ్ మొక్కలు మోటార్లు, పైపులు కాలిపోవడం,భారీ ఎత్తున ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవిస్తున్నాయని దీనిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకునే విధంగా దిశా నిర్దేశం చేయాలని వారిని కోరగా, స్పందించిన ఎస్పీ ఇప్పటికే తమ చర్యలు ప్రారంభమయ్యాయని, ఉధృతంగా చర్యలు తీసుకునే విధంగా తమ శాఖను మరింత అప్రమత్తం చేస్తామని అన్నారు

## మరిపెడ పోలీసుల కట్టుదిట్టమైన తనిఖీలు.భారీగా బెల్లం పానకం ధ్వంసం, 10 ద్విచక్ర వాహనాలు సీజ్



**వార్త ప్రతిక :-మరిపెడ :** మహబూబాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈరోజు ఉదయం శనివారం తెల్లవారుజామున 5 గంటల నుండి 7 గంటల వరకు, మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పరిధిలోని కోటియా తండా గ్రామ పంచాయితీ పరిధిలో గల చౌల తండా, జాల్ తండా, అర్లగడ్డ తండాల్లో పోలీసులు కట్టుదిట్టమైన కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్రమ సారా తయారీ, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విస్తృత తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా సుమారు 50 లీటర్ల సారా, 4 క్వింటాళ్ల బెల్లం, 50 కిలోల పట్టికను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా అక్రమ సారా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 1000 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఇక పత్రాలు సక్రమంగా లేని 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. అక్రమ కార్యకలాపాల నియంత్రణలో భాగంగా ఇటువంటి తనిఖీలు మరింత విస్తృతంగా కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ ఎల్. పవన్ కుమార్, మరిపెడ ఎస్ఐ గంద్రాతి సతీష్, చిన్నగూడూరు ఎస్ఐ కుశ్ కుమార్‌తో పాటు సుమారు 25 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుకసోరంగంకూలి మహిళ మృతి



**వార్త పత్రిక కనగల్లు నల్లగొండ జిల్లా :** కనగల్ మండలం లో విషాద ఘటన చోటు చేసుకుంది బుడుమర్లపల్లి వాగులోని సొరంగంలో ఇసుక తవ్వకాల సందర్భంగా మట్టి కూలి మహిళా మృతి చెందింది స్థానికులు పోలీసుల కథనం ప్రకారం కనగల్ గ్రామానికి చెందిన పాలకూరి సునీత 45 రోజు మాదిరిగానే ట్రాక్టర్లో ఇసుక నింపే పనికి బుడుమర్లపల్లి వాగుకు వెళ్ళింది వాగులో ఇసుకను సులభంగా తీయడానికి ఏర్పాటు చేసిన సొరంగం లోపల ఇసుక ఎత్తుతున్న సమయంలో ఒక్కసారిగా మట్టి కూలింది ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని స్థానికుల సహాయంతో సొరంగంలో నుంచి సునీత మృతదేహాన్ని బయటికి తీశారు పోస్టుమార్టం నిమిత్తము నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు

## సర్' ప్రక్రియ,బూత్ స్థాయి కమిటీల పటిష్టత, పార్టీ విస్తరణపై దృష్టిసారించండి - పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**– పీఏసీ సమావేశంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




వార్త పత్రిక షాద్ నగర్ మే30: హైదరాబాద్ గాంధీ భవన్‌లో నిర్వహించిన పీఏసీ సమావేశంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్,టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, వివిధ జిల్లాల డీసీసీ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్ లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన డీసీసీల ఎంపికపై సమాలోచనలు నిర్వహించారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం,సర్ ప్రక్రియ, బూత్ స్థాయి కమిటీల పటిష్టత, పార్టీ విస్తరణపై విస్తృతంగా చర్చించారు. అలాగే సెక్యులర్ ఓటు బ్యాంకును బలహీనపర్చే కుట్రలు జరుగుతున్నాయని, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించి రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. మీనాక్షీ నటరాజన్ మాట్లాడుతూ ..వెస్ట్ బెంగాల్‌లో జరిగిన పరిణామాలు "సర్" ప్రక్రియ యొక్క ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తున్నాయని అభిప్రాయపడ్డారు.బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నాయకులు నొక్కిచెప్పారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణను దేశానికి దిక్సూచిగా నిలుపుతున్నాయని పేర్కొన్నారు.

## తల్లి ఉరివేసుకొని మృతి చెందగా కొడుకు పురుగుల మందు తాగి

**– మైలార్ దేవులపల్లి పోలీస్ స్టేషన్ లక్ష్మీ గూడ లో ఘటన**





వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మే 30 : ఆర్థిక సమస్యలతో తల్లి ఉరి వేసుకుని చనిపోగా తల్లి మరణాన్ని తట్టుకోలేక కొడుకు పురుగుల మందు తాగి చనిపోయిన సంఘటన మైలార్ దేవులపల్లి పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవులపల్లి డివిజన్ లక్ష్మిగూడలో ఆర్ జి కే బిల్డింగ్ లో నివసించే వీరమ్మ(50) కొడుకు నరసింహులు (28) కలిసి ఉంటున్నారు. ఆర్థిక సమస్యలతో నరసింహులు పెళ్లి కావడం లేదని మనస్తాపం చెంది అదే బాధలో ఈ నెల 29న రాత్రి తన తల్లి వీరమ్మ ఉరి వేసుకుని చనిపోగా, కొడుకు నరసింహులు ఎలుకల మందు తాగి చనిపోయాడని ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికులు ఇన్సూరెన్స్ కార్డులు చేయించుకోవాలి కార్మిక సంఘం నాయకులు నర్రగిరి




వార్తా పత్రిక , రాజేంద్రనగర్, మే 30 : భవన నిర్మాణ కార్మికులు ఇన్సూరెన్స్ కార్డులను తప్పనిసరిగా పొందాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నర్రా గిరి తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రంలో శనివారం భవన నిర్మాణ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్రాగిరి మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేసే ప్రతి కార్మికుడు ప్రభుత్వ ఇన్సూరెన్స్ కార్డు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ప్రమాదాల సమయంలో భీమా ద్వారా ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. ప్రమాదంలో మరణిస్తే రూ,, 10 లక్షలు, సహజ మరణం అయితే రూ,, 2 లక్షలు, ప్రమాదవశాత్తు అంగవైకల్యం ఏర్పడితే రూ,, 5 లక్షలు అందుతాయి అన్నారు. అలాగే ప్రసూతి సహాయం, వివాహ ప్రోత్సాహం, వైద్య చికిత్స ఖర్చుల వంటి పథకాలు కూడా ఉన్నాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతీ కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, శ్రీను, రాజు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాన్ టీచింగ్ ఉద్యోగులకు నేరుగా వేతనాలు వేయాలి



వార్త ప్రతిక :-తొర్రూరు :బిసి గురుకులాల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులకు నేరుగా వేతనాలు అందించి, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఈఎస్ ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని గురుకుల విద్యాలయాల సొసైటీ సెక్యూరిటీ, స్విపింగ్, శానిటేషన్ ఉద్యోగుల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ వెంకన్న నాయక్ కోరారు.శనివారం హైదరాబాదులోని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ గత 2017 బీసీ గురుకులాల్లో నాన్ టీచింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నామని, గతంలో తాము పని చేస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ ఖాతా నుండి తమ ఖాతాకు విత్తనాలు జమ అయ్యాదని, ప్రస్తుతం ప్రభుత్వం ఏజెన్సీకి అప్పగించిందని, ఈ విధానంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. కావున మధ్యవర్తిత్వం లేకుండా మా ఖాతాలో వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. టెండర్ విధానం రద్దుచేసి రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ప్రతి నెల 1వ తేదీన వేతనాలు వేసి ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించే విధంగాలీ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. బాలకృష్ణ, కోశాధికారి షేక్ రడ హుస్సేన్, ఉపాధ్యక్షులు బస్వరాజ్ గౌడ్, విజయలక్ష్మి, సహాయ కార్యదర్శులు అన్నమయ్య, ప్రవీణ్, సభ్యులు కుమార్, మధుబాబు, హేమ, ఉషాలక్ష్మి, ఉమాదేవి, నాగలక్ష్మి, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికల సాధికారతే సమాజాభివృద్ధికి పునాది






వార్తా పత్రిక, హైదరాబాద్ :విద్య, ఆరోగ్యం, సంస్కారం జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయి పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమం శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బాలల మాక్ పార్లమెంట్ స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ డ గ్రామీణాభివృద్ధి, మహిళా డ శిశు సంక్షేమం శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా అమ్మ మాట–అంగన్వాడీ బాటా కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లలకు యునిఫామ్ లు విధ్యారాంబ సర్టిఫికేట్ లను మంత్రి చిన్నారులకు అందజేశారు. మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేద ిరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బాలల మాక్ పార్లమెంట్ – స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కిశోర బాలికల సాధికారత, విద్యా ప్రగతి, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల బాలికలను చిన్న వయస్సు నుంచే గుర్తించి వారికి సరైన దిశానిర్దేశం చేయడం ద్వారా భవిష్యత్తులో వారు ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలు వంటి ఉన్నత స్థానాలను అధిరోహించే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. విద్య జీవితాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధమని నెల్సన్ మండేలా చెప్పిన మాటలను గుర్తుచేస్తూ, బాలికలు విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించడం, ఇంటి పనుల్లో భాగస్వాములు కావడం, శ్రమకు విలువ ఇవ్వడం వంటి అంశాలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమన్నారు. సెల్‌ఫోన్‌ను వినోదం కోసమే కాకుండా జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. చేయాలన.ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొంటూ, పోషకాహారం తీసుకోవడం, స్థానికంగా లభించే సహజ ఆహార పదార్థాలను వినియోగించడం, ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. విద్య ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు అందించడంతో పాటు వడ్డీలేని రుణాలు, ఉపాధి అవకాశాలు, వ్యాపార ప్రోత్సాహక కార్యక్ర మాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్య త్వం ద్వారా ఆర్థిక భద్రతతో పాటు సామాజిక మద్దతు కూడా లభిస్తుందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది కిశోర బాలికలు "స్నేహ" కార్యక్రమం లోభాగస్వా ములవుతున్నారని, వారికి సైకిల్ శిక్షణ, నాయకత్వ వికాసం, వ్యక్తిత్వాభివృద్ధి, ఆరోగ్యం, విద్య తదితర అంశాల్లో ప్రత్యేక శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సాధికారత కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. బాలికలు తమ ప్రతిభను గుర్తించి చదువు, క్రీడలు, కళలు, నాయకత్వం తదితర రంగాల్లో రాణించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు గత రెండు దశాబ్దాలుగా గ్రామీణాభివృద్ధి, ఆర్థిక స్వావలంబనలో విశేష సేవలందిస్తున్నాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు బ్యాంకు రుణాలు పొంది వివిధ జీవనోపాధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సమాజంలో పెరుగుతున్న సోషల్ మీడియా ప్రభావం, మారుతున్న జీవనశైలుల నేపథ్యంలో కిశోర బాలికలకు సరైన మార్గనిర్దేశం అవసరమన్నారు . బాల్య వివాహాలపై ప్రత్యేకంగా స్పందించిన కలెక్టర్, 18 సంవత్సరాలు నిండకముందు ఏ బాలికకూ వివాహం జరగకుండా సంఘాలు, గ్రామస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. బాల్య వివాహాల వల్ల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని తెలిపారు. విద్య ద్వారానే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, ప్రతి బాలిక నాణ్యమైన విద్యను అభ్యసించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చదువుకు దూరం కాకూడదని సూచించారు. బాలికల చదువుకు ఆటంకం కలిగించే పరిస్థితులను సంఘాలు గుర్తించి నివారించాలని పిలుపునిచ్చారు. మహిళలు కుటుంబ బాధ్యతలతో తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా పోషకాహారం, ఆరోగ్య పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.. భద్రత అంశం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ గ్రామాల్లో మహిళలు, బాలికలకు ఇబ్బందులు కలిగించే అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యల పరిష్కారంలో అధికారులు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు.సెల్‌ఫోన్ వినియోగంపై విద్యార్థినులకు సూచనలు చేస్తూ, మొబైల్ ఫోన్‌ను అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలని, సోషల్ మీడియా, రీల్స్ వంటి వాటికి అధిక సమయం కేటాయించి విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. ఈ వయస్సు విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాల సాధనకు అత్యంత కీలకమని, ప్రస్తుతం కష్టపడితే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. స్నేహ గ్రూపుల ద్వారా మంచి అలవాట్లు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలని, రంగారెడ్డి జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపే విధంగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.మాక్ పార్లమెంటరీలో విద్య, ఆరోగ్యం, హోం శాఖలపై చర్చించడం జరిగింది. మాక్ పార్లమెంటరీ లో స్పీకర్, మంత్రులుగా స్నేహ సంఘాల సభ్యులు మంచి పాత్రను పోషించారని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా నూతన అక్షరాస్యులుగా చదువు నేర్చుకున్న అభ్యాసకులకు, చదువు నేర్పిన వాలంటీర్లకు మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమం అనంతరం మంత్రి, చేవెళ్ళ శాసన సభ్యులు, కలెక్టర్, ఇతర ఉన్నత అధికారులు కార్యక్రమంలో పాల్గొన్న బాలికలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, సెర్ప్ సీఈఓ దివ్యదేవరాజన్, మహిళా, శిశు, దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా, జిల్లా అదనపు కలెక్టర్ కె.కిరణ్మయి, విమెన్ కమిషన్ మెంబర్ సదాలక్ష్మి, పిడి డీఆర్డీఏ శ్రీలత, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేశ్ మోహన్, పిడి మెప్మా వెంకట నారాయణ, అడల్ట్ ఎడ్యుకేషన్
డిప్యూటీ డైరెక్టర్ అనిత, డిపిఎంలు, ఏపీఎంలు, జిల్లా సమాఖ్య పాలకవర్గం సభ్యులు, స్నేహ సంఘం సభ్యులు, సిడిపిఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి

**– బాధిత కుటుంబాలకు రూ. 12 వేలు,క్వింటా బియ్యం అందజేత**



వార్త ప్రతిక :-తొర్రూరు :పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల సహకారంతో నిరుపేద కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపల్లి మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కిష్టాపురం గ్రామానికి చెందిన నకిరేకంటి స్వప్న, కంటయపాలెం చిలుక సారయ్య, పల్లె సోమలక్ష్మి, బొమ్మెర సోమక్కలు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు జక్కా మహబూబ్ రెడ్డి, జక్క ఇంద్రసేనారెడ్డిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.3 వేల చొప్పున రూ.12 వేలు, ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల చొప్పున 1 క్వింటా బియ్యాన్ని అందజేశారు. బొమ్మెర సోమక్క కుటుంబ సభ్యులకు మహబూబ్ రెడ్డి స్ఫూర్తితో కంటయపాలెం 3వ వార్డు సభ్యులు పంజాల అల్లూరు 25 కేజీల బియ్యాన్ని ఇస్తున్నట్టు ప్రకటించారు.
ఈ సందర్భంగా మహబూబ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డిల ఆశీస్సులతో మండలంలోని నిరుపేద బాధ్యత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తానన్నారు.పేదలకు ప్రతి ఒక్కరు అండగా నిలిచి ఆదుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అంది సంక్షేమ పథకాలు సకాలంలో అదే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నగరగంటి మాధవి సంపత్,ఉప సర్పంచ్ నగరగంటి సుజాత సుధాకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడెల్లి రామచంద్రయ్య ,మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి,మాజీ సర్పంచ్ లు రావుల వెంకటరెడ్డి,గడీల మాధవి సాయిలు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేల్పుల వెంకన్న, నాయకులు నకరికంటి. వెంకన్న, వెంకటేశ్వర్లు,చల్ల మీనారెడ్డి, ఉపేందర్, మంద పూరి కుమార్, వీరస్వామి, సోమన్న,ఎండి.జైరుద్దీన్,మహంకాళి సంపత్, ఉదయ్ కుమార్, మురళి. యాదవ్, వెంకటా చారి,యర్రం రాజు యాదవ్, సంపత్,వెంకన్న, వెంకన్న, మధు, ఆంజనేయులు, శ్రీనివాస్, ప్రవీణ్ ప్రభాకర్, రమేష్ ,అంజయ్య,చిన్న సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లాల్లోదాన్యం,రైతులకల్లలో దైన్యం,,!!

- **హరిగోసపడె రైతులతొ లారీ లు చెలగాటం,,, లారీలురాకపోగాకల్లాల్లోనిల్వ ఉన్నదాన్యం,తాడ్వాయి మండలంలొ లారీ లు రాక విళలయ తాండవం,,అధికారులు కూడచేతులెత్తేసి నవ్యవహరం,,,వందలబస్తాలు ఎండకు ఎండె వర్షానికి తడిసె,కడుపుకు తిండిలేదు,కంటికి నిద్రలేదు,**





ములుగు జిల్లా క్రైం ప్రతినిదివార్తపత్రిక మే30 :రైతులు పండించిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనె నెలురొ లుగ నిల్వ ఉంటుంది, మార్కె ట్ కు వెల్లాల్సిన బస్తాలు ఇక్క డె ఉంటున్నాయి లారీలకోసం రైతులు రాత్రి,పగలు అనకుం డ, పడిగాపులు కాస్తున్నారుకల్లలొ ఒత్తులువేసుకుని ఎదు రు చూస్తున్నారు,కల్లాల్లొ దాన్యం బస్తాలు రైతులకల్లలొ దైన్యం నెలకుంది, లారీలురాక పోవడం మూలంగా తాడ్వా యి మండలంలొ ఎక్కడివక్క డె నిల్వ ఉన్నాయని రైతులు హరిగోసపడుతున్నారు నిద్ర లేనిరాత్రులు కల్లాలవద్దనె కాపలా ఉంటున్నారు, కుడుపుకు తిండిలేదు కంటికి నిద్ర లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నరు తాడ్వాయి, కాటాపురం, గంగారం,బీరెల్లి, నర్సపురం, మేడారం, బయ్యక్కపేట, ఒకొ క్క కేంద్రంలొ వేలాదిబస్తాలు బర్కాలు కప్పి ఉన్నాయి జిల్లాదికారులు లారీలు పంపించడంలొ విఫలమయ రనె విమర్శలు వస్తున్నాయిఏటూరునాగారం ,చిన్నబోయినపెల్లి, రోయుర్, ముల్లకట్ట, మంగపేట,దీనిపరిదిలొ, పస్రా గోవిందరావుపేట, చల్వాయి ఇంచర్ల ఈ ఏరియలలొ రైతులు ఇబ్బందులు పడుతు న్నారు, ఒకపోలీసు అధికారు లె రైతుల కోసం సేవలు అందిస్తు,లారీలను కేంద్రాలకు కొద్ది గా లారీలు ఒకటి,రెండు వస్తు న్నవని రైతులు తెలిపారు, కొంచెం ఊరటకలిగింది పెద్దరైతులకు ఇబ్బందికరంగా ఉందంటున్నారు, లారీకి రు 5 వెలు, రు 7,వెలు రహస్యంగా రైతులు ముట్టజె ప్పుతేనె ఆ రైతుల దాన్యం బస్తాలను లారీలవాల్లు తీసుకెల్లుతున్నారని రైతులు ఆరొ పిస్తున్నారు ఇదెక్కడి న్యాయ మని సర్వత్ర ప్రశ్నిస్తున్నారు, మండల అధికారులు గాని, జిల్లా అధికారులు గాని చర్య లు చేపట్టిన దాఖలాలు లేక పోవడంపై జిల్లావ్యాప్తంగా రైతులు మండిపడుతున్నారు

# రంగాపురంలో అంగడిప్రజ లకు ఎంతోదోహదం,,,!!

- నిత్యవసర సరుకులు లభించుటకోసమె,,,పంచాయితీసెక్రెటరీ నూనావ త్ రవీకుమార్ సెవలు,,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు
- ఈ అంగడికి రావచ్చును,,సర్పంచు శివప్రసాద్ వెల్లడి,,

**ములుగు జిల్లా క్రైం ప్రతినిది వార్తపత్రిక మే 30** :ములుగు జిల్లాలోని తాడ్వా యి మండల రంగాపురంలొ అంగడి ప్రారంభమైంది, సర్పంచు శివప్రసాద్ ప్రారంభించారు పంచాయితీసెక్రెటరీ నూనావత్ రవికుమార్ కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నిత్యవసరు కుల కొసం దూరప్రాంతాలకు వెల్లవలసి వస్తుందన్నారు, మూటముల్లెసర్దుకుని దూరం నుంచి ఇబ్బందులు పడుతు గ్రామానికి చేరుకుంటున్నారు, చాలాకాలంగా ఇదేపరిస్తితి నెలకుందన్నారు రంగాపురంలొ అయితె గ్రామ స్తులకు, చుట్టుపక్కల గ్రామాలకు ఎంతగానొ దోహద పడుతుంది, దూరబారం తగ్గ ను ,అన్నివర్గాల ప్రజలకు సౌక



ర్యంగా ఉంటుందని సర్పంచు, కార్యదర్సి నూనావత్ రవికు మార్ అన్నారు ఈ అంగడిలొ వ్యాపారస్తులకు అన్నసౌకర్య ములు ఏర్పాటు చేస్తారని తెలిపారు సౌకర్యాల కల్పనలొ సర్పంచు, సెక్రెటరీ కలిసె చేదొడు వాదొడుగ సేవ



లు అందించుటకు దోహద పడుతారు ఈకార్యక్రమంలొ పెద్దలు, యువకులు, మహిళలు వార్డుసబ్యులు, కారొబా ర్ సిబ్బంది మాజి ఎంపిటీసి, మాజి సర్పంచు ఉపసర్పంచు పుల్లయ్య హాజరయ్యరు,

# గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో టిడిపి ముందు అడుగు

- జొన్నగిరి--మద్దికేర రహదారిపై రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ బ్రిడ్జి ప్రారంభం
- ఎమ్మెల్యే కే.ఈ. శ్యాం కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం



**తుగ్గలి, మే 30 ( వార్తాపత్రిక) :**తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామ పంచాయితీ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా జొన్నగిరి నుండి మద్దికేరకు వెళ్లే ప్రధాన రహదారిపై రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్ బ్రిడ్జిని కేఈ శ్యాం కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొ న్నారు. జొన్నగిరి--మద్దికేర మార్గంలో గతంలో వర్షాకాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని, కొత్తగా నిర్మించిన సీసీ రోడ్ బ్రిడ్జి వల్ల రాకపోకలు సులభతరం కావడంతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులువుగా తరలించగలరని తెలిపారు.

రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ సీసీ రోడ్ బ్రిడ్జి స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుందని, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఇది కీలక అడుగుగా నిలుస్తుందని ఆయన అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తై ప్రారంభం కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ రహదారి ద్వారా జొన్నగిరి, మద్దికేర ప్రాంతాల మధ్య రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయితీ సభ్యులు, అధికారులు, నాయకులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు. జొన్నగిరి గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని వారు అభినందించారు.

# థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు ఎలాంటి ఆహారాలను తీసుకోవాలి.. వేటిని మానేయాలి..?

శరీరంలోని జీవక్రియలను నియంత్రించే ముఖ్యమైన ఎండోక్రైన్ గ్రంథుల్లో థైరాయిడ్ ఒకటి. ఈ గ్రంథి సక్రమంగా పనిచేయకపోతే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా దేశంలో థైరాయిడ్ సంబంధిత సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అందుకే థైరాయిడ్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సరైన ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. థైరాయిడ్ గ్రంథికి సంబంధించిన వ్యాధులు ప్రధానంగా రెండు రకాలుగా ఉంటాయి. థైరాయిడ్ హార్మోన్లు తక్కువగా ఉత్పత్తి కావడం వల్ల హైపోథైరాయిడిజం వస్తుంది. ఇది మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. మరోవైపు, థైరాయిడ్ హార్మోన్లు అధికంగా ఉత్పత్తి అయితే హైపర్ థైరాయిడిజం ఏర్పడుతుంది. ఈ రెండు పరిస్థితులపై కూడా ఆహారపు అలవాట్లు గణనీయమైన ప్రభావం చూపుతాయి మెడిటరేనియన్ డైట్ అయితే బెటర్..హైపోథైరాయిడిజం ఉన్నవారు మెడిటరేనియన్ డైట్‌ను అనుసరించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహార విధానంలో పండ్లు, కూరగాయలు, బ్రౌన్ రైస్, ఓట్స్, బార్లీ, సంపూర్ణ గోధుమలు, గింజలు, నట్స్, ఆలివ్ ఆయిల్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు, అలాగే బీన్స్, చేపలు, కోడి మాంసం, పెరుగు, చీజ్ వంటి ప్రోటీన్ ఆహారాలు ఉంటాయి. ఈ డైట్‌లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు థైరాయిడ్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అలాగే ప్రాసెస్ చేయని సహజ ఆహారాలతో కూడిన పాలియో డైట్ కూడా ఉపయోగకరంగా ఉంటుంది. అయితే బ్రోకోలీ, కాలీఫ్లవర్, ముల్లంగి, క్యాబేజీ వంటి క్రూసిఫెరస్ కూరగాయలను పచ్చిగా ఎక్కువగా తినడం వల్ల థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశం



ఉంటుంది.అయోడిన్ ముఖ్యపాత్ర..థైరాయిడ్ హార్మోన్ల తయారీలో అయోడిన్ కీలకమైన పాత్ర పోషిస్తుంది. అయోడిన్ లోపం హైపోథైరాయిడిజానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా భావిస్తారు. అయోడైజ్డ్ ఉప్పు వాడని వారు, పూర్తిగా వెగన్ ఆహారం తీసుకునేవారు, గర్భిణులు అయోడిన్ లోపానికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంటుంది. సముద్రపు శైవలాలు, సముద్ర ఆహారం, పాల ఉత్పత్తులు, గుడ్లు కూడా అయోడిన్‌కు మంచి వనరులు. అయితే హషిమోటో థైరాయిడిటిస్ వంటి ఆటోఇమ్యూన్ థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు అధికంగా అయోడిన్ తీసుకోవడం వల్ల సమస్యలు పెరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్త అవసరం. సెలీనియం అనే ఖనిజం థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి తోడ్పడటంతో పాటు గ్రంథిని ఆక్సిడేటివ్ ఒత్తిడి నుంచి రక్షిస్తుంది. ట్యూనా చేప, గుడ్లు, బ్రెజిల్ నట్స్, పప్పుధాన్యాలు, సార్డిన్ చేపలు, ఓట్స్ వంటి ఆహారాల్లో సెలీనియం లభిస్తుంది. అయితే అధికంగా సెలీనియం తీసుకోవడం వల్ల విషపూరిత ప్రభావాలు కలిగే ప్రమాదం ఉంటుంది.జింక్ లోపం ఉంటే..జింక్ లోపం కూడా థైరాయిడ్ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుంది. గుమ్మడికాయ గింజలు, ఆయిస్టర్‌లు, నట్స్, పప్పుధాన్యాలు జింక్‌కు మంచి వనరులు. అయితే వైద్యుల సలహా లేకుండా అధిక మోతాదులో జింక్ తీసుకోవడం వల్ల దుష్ప్రభావాలు తలెత్తే అవకాశం ఉంటుంది. విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్, మెగ్నీషియం లోపాలు కూడా హైపోథైరాయిడిజం ప్రమాదాన్ని పెంచుతాయి. సూర్యరశ్మి, కొవ్వు అధికంగా ఉండే చేపలు, గుడ్డు పచ్చసొన, పాల ఉత్పత్తులు విటమిన్ డికి మంచి వనరులు. విటమిన్ బి12 ప్రధానంగా జంతు ఆధారిత ఆహారాల్లో లభిస్తుంది. గుమ్మడికాయ గింజలు, అవిసె గింజలు, చియా గింజలు, బాదం, జీడిపప్పు, ఆకుకూరలు, అరటిపండ్లు, పెరుగు వంటి ఆహారాల్లో మెగ్నీషియం సమృద్ధిగా ఉంటుంది. పాలకూర, ఫోర్టిఫైడ్ సిరియల్స్, సముద్ర ఆహారం, శనగలు, టోఫూ వంటి ఆహారాల్లో ఐరన్ లభిస్తుంది. ఐరన్ అధికంగా ఉన్న ఆహారాలతోపాటు నిమ్మ, నారింజ వంటి సిట్రస్ పండ్లు తీసుకుంటే శరీరం ఐరన్‌ను మరింత సమర్థంగా గ్రహిస్తుంది.థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు ముఖ్యంగా అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహారాలను తగ్గించడం మంచిది. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను పెంచే అవకాశం ఉంది. హైపర్ థైరాయిడిజం ఉన్నవారు అధిక అయోడిన్, కెఫిన్, సోయా ఉత్పత్తులు, గ్లూటెన్ ఎక్కువగా ఉండే ఆహారాలను పరిమితం చేయాలి. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, ఒత్తిడిని తగ్గించే పద్ధతులు, తగినంత నిద్ర, ఆరోగ్య పరీక్షలు, అనారోగ్యకరమైన ఆహారాలకు దూరంగా ఉండటం ద్వారా థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగ్గా కాపాడుకోవచ్చు.

# వేసవి కాలంలో రోజంతా బయట పనిచేసేవారు పాటించాల్సిన జాగ్రత్తలు ఇవే..

వేసవి కాలం బయట పని చేసే కార్మికులకు ఒక పెద్ద సవాల్ లాంటిదని చెప్పవచ్చు. నిర్మాణ కార్మికులు, రోడ్డు పని చేసేవారు, వ్యవసాయ కూలీలు, వీధి వ్యాపారులు, రోజువారీ కూలీలు వంటి వారు మండే ఎండలో గంటల తరబడి పనిచేయాల్సి వస్తుంది. అలాంటి పరిస్థితుల్లో ఆహారం కేవలం ఆకలి తీర్చడానికే కాదు, శరీరానికి శక్తిని అందించడానికి, నీటి లోపాన్ని తగ్గించడానికి, అలసటను ఎదుర్కోవడానికి కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ఎండలో పని చేసే కార్మికులు వేసవికాలంలో ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుకోవచ్చు. ఇవి తక్కువ ఖర్చుతో లభించడమే కాకుండా, శరీరానికి చల్లదనాన్ని అందించి తీవ్రమైన వేడిని తట్టుకునే శక్తిని ఇస్తాయి. వేసవిలో కార్మికులు భోజనంలో పెరుగు తప్పనిసరిగా తీసుకోవాలి. ఇది శరీరానికి చల్లదనాన్ని అందించడమే కాకుండా జీర్ణక్రియకు కూడా మేలు చేస్తుంది. అధిక ఉష్ణోగ్రతల వల్ల ఆకలి తగ్గినప్పుడు కూడా పెరుగును సులభంగా తినగలుగుతారు. చాలామంది పెరుగును అన్నంతో కలిపి లేదా రోటీతోపాటు తీసుకుంటారు. ఇది శరీరానికి ఉపశమనం కలిగించడంతోపాటు తేలికైన పోషణను అందిస్తుంది.పెరుగు, మజ్జిగ, కూరగాయలు..పెరుగుతోపాటు మజ్జిగను కూడా కార్మికులు వేసవి ఆహారంలో ముఖ్యమైన భాగంగా చేసుకోవాలి. రోజంతా చెమటలు పట్టే పనులు చేసే వారికి మజ్జిగ దాహాన్ని తగ్గించి శరీరాన్ని తాజాగా ఉంచుతుంది. జీలకర్ర పొడి, ఉప్పు లేదా పుదీనాతో తయారు చేసే మజ్జిగ మరింత రుచికరంగా ఉండటంతోపాటు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తక్కువ సమయంలో తాగగలిగే ఈ పానీయం ఎండలో పనిచేసే వారికి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. అధిక మసాలాలు, నూనెతో



చేసిన ఆహారం వేసవిలో భారంగా అనిపిస్తుంది. కనుక పెరుగన్నం, పప్పన్నం లేదా తేలికపాటి ఖిచిడీ వంటి ఆహారాలను ఎంచుకోవాలి. ఇవి కడుపుని నింపడంతోపాటు శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా అన్నం త్వరగా జీర్ణమై శరీరానికి తక్షణ శక్తిని అందించడంలో సహాయపడుతుంది. ఉల్లిపాయ, దోసకాయ, నిమ్మకాయ, టమాటా వంటి ముడి కూరగాయలు కూడా వేసవిలో కార్మికుల భోజనంలో తరచూ కనిపిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం లభిస్తుంది. ముఖ్యంగా దోసకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో దాహాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఉల్లిపాయ, పచ్చిమిర్చి, ఉప్పుతో కలిసి తింటే భోజనానికి రుచి పెరగడంతోపాటు వేడి ప్రభావాన్ని కూడా కొంత మేర తగ్గిస్తుంది.కొబ్బరినీళ్లు, పండ్లు..అవకాశం ఉన్నప్పుడు కొబ్బరి నీరు, సీజనల్ పండ్లు కూడా కార్మికులు ఆహారంలో భాగంగా తీసుకోవాలి. కొబ్బరి నీరు శరీరాన్ని త్వరగా హైడ్రేట్ చేయడంలో సహాయపడుతాయి. పుచ్చకాయ, తర్బూజా వంటి పండ్లు అధిక నీటి శాతంతో ఉండటంతో వేసవిలో శరీరానికి చల్లదనం అందిస్తాయి. మామిడి పండ్లు కూడా శక్తినిస్తాయి కానీ ఎక్కువగా తీసుకుంటే భారంగా అనిపించే అవకాశం ఉంటుంది కనుక మితంగా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. చాలా మంది కార్మికులు ఉదయం ఇంటి నుంచి తీసుకెళ్లే రోటీలు, కూరలపై ఆధారపడతారు. కనుక సొరకాయ, బీరకాయ, గుమ్మడికాయ, ఆలుగడ్డ వంటి సీజనల్ కూరగాయలతో చేసిన సాధారణ కూరలను ఎక్కువగా తీసుకోవాలి. ఇవి ఎక్కువసేపు నిల్వ ఉండటమే కాకుండా జీర్ణక్రియకు కూడా అనుకూలంగా ఉంటాయి. తక్కువ నూనె, కొద్దిపాటి ఉప్పుతో తయారుచేసే ఈ భోజనం శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది.

సత్తు పానీయం..ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో సత్తు వేసవిలో అత్యంత ప్రజాదరణ పొందిన ఆహారాల్లో ఒకటి. నీటిలో సత్తు, నిమ్మరసం, ఉప్పు కలిపి తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఇది ఒకేసారి దాహాన్ని తీర్చడమే కాకుండా పొట్టని కూడా నింపుతుంది. అలాగే అటుకులు వంటి తేలికపాటి ధాన్యాలతో తయారుచేసిన ఆహారాలు కూడా సులభంగా జీర్ణమై శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి.వేసవిలో కార్మికులు ఈ సంప్రదాయ ఆహారాలు తీసుకోవడం ద్వారా కేవలం ఆకలి తీరడమే కాదు, మండే ఎండను ఎదుర్కొనే శక్తిని అందించే సహజ రక్షణ కవచాలుగా కూడా పనిచేస్తాయి. తక్కువ ఖర్చుతో, సులభంగా లభించే ఈ ఆహారాలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఎంఎస్ పి పత్రాలు దగ్ధం




**వార్త ప్రతిక :-తొర్రూరు :**కేంద్ర ప్రభుత్వం రైతులను 12 సంవత్సరాలుగా మోసం చేస్తుందని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు విమర్శించారు. శనివారం డివిజన్ కేంద్రంలోని కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ పి ఆదేశాల పత్రులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ఎం ఎస్ పి వల్ల 20 పంటలపై రైతులకు 3 లక్షల నష్టం జరుగుతుందని, కొనుగోలు వ్యవస్థ లేక వాస్తవ నష్టం మరింత. అధికమవుతుందన్నారు. వ్యాపారులు,మధ్యవర్తులు రైతులను మరింతగా దోపిడీ చేస్తారని,ధరలు అధికమవుతుందన్నారు.అమెరికా సామ్రాజ్యవాదం, ఫోటో కి మోదీ ప్రభుత్వం లొంగిపోవడంతో వ్యవసాయ సంక్షోభం తీవ్రతరం అవుతుందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా 2026-27 ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర ఎం ఎస్ పి ప్రకటనలు తీవ్రంగా ఖండించిందన్నారు. గత ఏడాదిలో అన్ని వ్యవసాయ ఇన్పుట్ల ధరలు అమాంతం పెరిగిపోయిందన్నారు. ఎరువుల కొరత ఇప్పటికే ప్రారంభమైందని నిల్వదారులు బ్లాక్ మార్కెట్ ద్వారా భారీ లాభాలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి విధానాలను మానుకోకపోతే రైతుల పక్షాన దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి రవి నాయక్ పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**వార్తాపత్రిక కురవి మే 30:** తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు కురవి మండలం మాజీ ఎంపీపీ మరియు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల పెళ్లిరోజు సందర్భంగా శనివారం రోజు వారి స్వగృహానికి వెళ్లి కేక్ కట్ చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కురవి తెలంగాణ ఉద్యమ కళాకారుడు పేర్ల గణేష్, జర్నలిస్టు మిత్రులు పొన్నెబోయిన వెంకన్న, గండమల్ల రోశయ్య, మిరియాల శ్రీను, కొల్లూరి గణేష్, కమటం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి

**- వి బి జి రాంజీ పథకాన్ని రద్దుచేసి 2005 ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి**
**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య**



**వార్త ప్రతిక :-మరిపెడ :**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించి వి బి జి రాంజీ పథకాన్ని రద్దుచేసి 2005 ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మే 30న శనివారం మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు అనంతరం జరిగిన సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ పని ప్రదేశాలలో మంచినీటి సౌకర్యం టెంటు ప్రాథమిక కిట్టు పనిముట్లు తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని వీరయ్య డిమాండ్ చేశారు పనిచేసిన కూలీలకు ప్లేసిప్పులు ఇచ్చి వారం వారం కూలీలకు వేతనాలు చెల్లించాలని అన్నారు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర ధరలు విపరీతంగా పెంచడం వల్ల కూలీలు కొని తినలేని పరిస్థితిలో ఉన్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి పనిలో రోజు కూలి రూ 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి 2005 ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో కూలీలందరినీ ఏకం చేసి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం గ్రామ అధ్యక్షులు తాడూరి వీరేంకులు అల్వాల పురుషోత్తం చేనే పోయిన లాలయ్య ఉపాధి మెట్లు కూలీలు తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం పార్టీకి సీనియర్ గిరిజన నాయకుడు కేలోత్ బాల రాజీనామా



**వార్త ప్రతిక :-గార్ల :**మహబూబాబాద్ జిల్లా గార్ల మండల పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కేలోత్ బాల గత 35 సంవత్సరాలుగా సిపిఎం పార్టీలో నిబద్ధత కలిగిన కార్యకర్తగా, సీనియర్ నాయకుడిగా చురుకైన పాత్ర పోషి స్తున్న కేలోత్ బాల పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను పార్టీ అధిష్టానానికి పం పినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంద ర్భంగా కేలోత్ బాల మాట్లాడుతూ. ముప్పై ఐదు ఏళ్లుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశానని గుర్తు చేసుకున్నారు. అయితే, గత కొంతకాలంగా స్థానిక నాయకుల ప్రవర్తన, వారి ధోరణి అసంతృప్తికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక నాయకత్వ పోకడలు న చ్చకే తీవ్ర మనస్తాపంతో పార్టీ వీడాల్సి వస్తోంది. పార్టీలో పాత తరం కార్యకర్తలకు, ప్రజా క్షేత్ర ంలో నిలబడే వారికి గుర్తింపు కరువైంది. అందుకే సిపిఎం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను.

# కాళేశ్వర ఆలయం పునర్నిర్మాణం.. రూ.198 కోట్లతో శాశ్వత రాతి కట్టడాలు, దేవాదాయశాఖ సన్నాహాలు



ప్రముఖ శైవక్షేత్రం, దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయం త్వరలో సరికొత్త వైభవాన్ని సంతరించుకోనుంది. దశాబ్దాల క్రితం నిర్మించిన పాత ఆలయాలు, మండపాలు, ప్రాకారాల స్థానంలో అత్యంత పటిష్టమైన, దీర్ఘకాలం మన్నేలా ఉండే శాశ్వత రాతి కట్టడాల నిర్మాణానికి దేవాదాయ శాఖ శ్రీకారం చుట్టింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.198 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రకటించడమే కాకుండా.. పరిపాలనా అనుమతులను కూడా మంజూరు చేసింది. ఈ మహత్తర పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి గానూ.. ప్రస్తుతం ఆలయ ఆవరణలో ఉన్న పాత కట్టడాలను తొలగించేందుకు దేవాదాయశాఖ అధికారులు తుది కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి గత నెల ఏప్రిల్ 20వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా కాళేశ్వర క్షేత్రంలో భూమిపూజ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో.. జూన్ చివరి వారంలో పాత నిర్మాణాల తొలగింపు ప్రక్రియను అధికారికంగా ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు ఆలయ వర్గాల ద్వారా తెలుస్తోంది. గతంలో 1982 సంవత్సరానికి ముందు పూర్వకాలం నాటి ఆలయాలు ఉండగా.. వాటిని తొలగించి అప్పట్లో నూతన కట్టడాలు చేపట్టారు. ఆ తర్వాత శృంగేరి పీఠాధిపతుల సమక్షంలో జీర్ణోద్ధరణ, మహా కుంభాభిషేకం నిర్వహించారు. అయితే ఆ సమయంలో నిర్మించిన ఆలయాలు, చుట్టుపక్కల ఉన్న ప్రాకారాలు ప్రస్తుతం పూర్తిగా మరమ్మతులకు లోనయ్యాయి. దీంతో భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత రాతి నిర్మాణాల కోసం దేవాదాయ శాఖ పంపిన ప్రతిపాదనలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. కాళేశ్వర క్షేత్రానికి శృంగేరి శారదా పీఠంతో అత్యంత పురాతన, ఆధ్యాత్మిక అనుబంధం ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ మహా పునర్నిర్మాణ ప్రక్రియకు శృంగేరి పీఠం నుంచి దేవాదాయశాఖ ముందస్తు అనుమతులు పొందినట్లు సమాచారం. అయితే, ఈ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కొన్ని కొత్త కట్టడాలను సైతం మాస్టర్ ప్లాన్ డిజైన్ కోసం తొలగించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. యముడు, శివుడు కొలువై ఉన్న ప్రధాన గర్భాలయంతో పాటు శుభానంద దేవి ఆలయం, సరస్వతీ ఆలయం, అభిషేక మండపం, అనివెట్టి మండపం, రెండు కల్యాణ మండపాలు, చుట్టూ ఉన్న ప్రాకార నిర్మాణాలన్నీ తొలగింపు జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. నలుదిక్కులా ఉన్న వైభోగ రాజగోపురాలను సైతం తొలగించి సరికొత్తగా నిర్మిస్తారనే ప్రచారం స్థానికంగా జోరుగా సాగుతోంది. ఈ మహా ప్రాజెక్టుపై భక్తుల్లో హర్షం వ్యక్తమవుతున్నప్పటికీ.. కాలపరిమితిపై కొన్ని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాబోయే 2027 జూలై నెలలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. పుష్కరాల సమయానికి దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు కాళేశ్వర క్షేత్రానికి తరలివస్తారు. ఈలోగా ఈ భారీ రాతి నిర్మాణ పనులన్నీ పూర్తి చేసి కుంభాభిషేకం నిర్వహించడం సాధ్యమేనా? అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. కేవలం ఏడాదిన్నర కాలం మాత్రమే సమయం ఉన్నందున పనుల్లో హడావుడి పెరిగి నిర్మాణ నాణ్యత ప్రశ్నార్థకంగా మారుతుందేమోనని స్థానికులు, నిపుణులు చర్చించుకుంటున్నారు.

# బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో బాల్క సుమన్ బలయ్యాడు



**హైదరాబాద్, మే 30:** బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బలయ్యాడని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. ఇటీవల కాలంలో బీఆర్ఎస్ నాయకులు వాడుతున్న భాష, చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్ అగ్రనాయకత్వం అనుసరిస్తున్న రాజకీయ శైలిపై, వారి అణచివేత ధోరణిపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ.. 'బాల్క సుమన్‌తో ఎవరు మాట్లాడించారో కూడా తెలియాలి. పట్టాలు కోయాలని, దాడులు చేయాలని పిలుపునివ్వడం పూర్తిగా బీఆర్ఎస్ సంస్కృతి. ఇది ముమ్మాటికీ కేసీఆర్ నైజం. ఆయనకు తెలిసిన రాజకీయ నీతి ఇదే. కేసీఆర్ తనకు తెలిసిన కుటిల రాజకీయాన్నే కొడుకు కేటీఆర్‌కు నేర్పించారు. కేటీఆర్ తనకు తెలిసిన ఆ నీతినే బాల్క సుమన్‌కు నూరిపోశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ తప్పులు చేసి, దాన్ని ప్రశ్నిస్తే జై తెలంగాణ అంటారు. ఫార్ములా రేస్ నిధుల దుర్వినియోగంపై విచారణకు వెళ్తూ కూడా కేటీఆర్ జై తెలంగాణ అంటారు. తప్పులు చేసి వాటిని గొప్పగా చెప్పుకోవడం బీఆర్ఎస్ నేతలకే చెల్లింది. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగ సంఘాలు, చివరకు రైతులను కూడా రెచ్చగొట్టడమే ఏకైక ఎజెండాగా పెట్టుకున్న బీఆర్ఎస్ నాయకులు.. అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారు. సుమన్‌తో మాట్లాడించింది ఎవరో పోలీస్ అధికారులు విచారణ చేయాలి.' అని అన్నారు.

# సుమన్ మాటల వెనక కుట్ర కేసీఆర్‌ది : ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్



**హైదరాబాద్, మే30:** బీఆర్ఎస్ పార్టీ నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారని బాల్క సుమన్ ఆరోపించారు. ఆయన మాటలకు కౌంటర్ గా ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ స్పందించారు. సుమన్ అరెస్ట్ కావడానికి కారణం ఆయన మాటలేనని వెంకట్ అన్నారు. గాంధీభవన్ లో ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడుతూ...' 'బాల్క సుమన్‌తో ఎవరు మాట్లాడించారో కూడా తెలియాలి. పట్టాలు కోయాలని, దాడులు చేయాలని పిలుపునివ్వడం పూర్తిగా బీఆర్ఎస్ సంస్కృతి. ఇది ముమ్మాటికీ కేసీఆర్ నైజం. ఆయనకు తెలిసిన రాజకీయ నీతి ఇదే. కేసీఆర్ తనకు తెలిసిన కుటిల రాజకీయాన్నే కొడుకు కేటీఆర్‌కు నేర్పించారు. కేటీఆర్ తనకు తెలిసిన ఆ నీతినే బాల్క సుమన్‌కు నూరిపోశారు. బాల్క సుమన్ అరెస్ట్ కావడానికి ఆయన మాటలే కారణం. సుమన్ వ్యాఖ్యల వెనక కేసీఆర్ కుట్ర ఉంది. మీకు కోపం ఉంటే మాపై దాడి చేయండి. సామాన్య ప్రజలు తిరిగే రైళ్లపై మీకు ఎందుకు అంత అక్కసు. రైళ్లలో తిరిగేది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదలే. మీకు ఓట్లేయలేదని పెదలపై కోపమా. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేనూ నిరసన కార్యక్రమాలు చేశాను. మేం ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేశాము' అని వెంకట్ అన్నారు. 'కేసీఆర్ ఒకయానికి డ్రగ్ శాఖ ఇచ్చాడు. మరొకరికి పిచ్చోడిలా వాగే శాఖ ఇచ్చాడు. సుమన్‌కి రైలు పట్టాలు కోసే శాఖ ఇచ్చాడు. బీఆర్ఎస్ పార్టీని ఎవరూ పట్టించుకోవడం లేదు. తెలంగాణలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించాలని కేసీఆర్ కుట్ర చేస్తున్నారు. సుమన్ లాంటి వ్యక్తులపై పీడీ యాక్ట్ పెట్టాలి' అంటూ బల్మూరి వెంకట్ ఫైర్ అయ్యారు.

# రూ.1500 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాకు వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా యత్నం

**హైదరాబాద్:** శివార్లలోని భూముల ధరలకు రెక్కలు రావడంతో అక్రమార్కులు ప్రభుత్వ భూమిపై కన్నేసి కోర్టుకు సైతం నకిలీ డాక్యుమెంట్లు చూపించి రూ.1500 కోట్లకు పైగా ఉన్న ప్రభుత్వ భూమిని కాజేసేందుకు యత్నించారు. రంగారెడ్డి జిల్లా గండిపేటలో జరిగిన ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైఎస్సార్ సీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కీలకంగా వ్యవహరించడం కలకలం రేపుతోంది. ఆక్రమించుకున్న వారికి సహకరిస్తూ, ప్రభుత్వ భూమిని రెగ్యులరైజ్ చేయిస్తానంటూ హామీలు ఇచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు. నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు, ఫోర్జరీ పత్రాలు, రూ.కోట్ల లావాదేవీలతో సాగిన ఈ భూదందాపై సైబరాబాద్ పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు, పరారీలో ఉన్న కీలక నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా గండిపేట గ్రామంలోని సర్వే నంబర్ 18లో 104.25 కుంటల ప్రభుత్వ భూమి ఉంది. 1954 నుంచి ఇది ప్రభుత్వ భూమిగానే ఉంది. అదే గ్రామానికి చెందిన నిమ్మల దశరథ్ కుటుంబసభ్యులు సుమారు 10 ఎకరాలు తమకే వస్తుందని చెప్పి ఆ స్థలాన్ని ఆక్రమించారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ శాఖ అధికారులు అతడిని అక్కడి నుంచి ఖాళీ చేయించాలని భావించారు. దీంతో దశరథ్ కుటుంబసభ్యులైన నిమ్మల రాజేశ్? గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల రామస్వామి, మంగా, నాగేశ్వర్‌రావులు ఆ భూమి తమదేనని 2012లో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో ఉండగానే, రుద్రరాజు రామకృష్ణరాజు అనే మరో వ్యక్తికి దశరథ్ భూమిని అగ్రిమెంట్ చేశారు. దీంతో అక్కడ ఓ గదిని ఏర్పాటు చేసిన రామకృష్ణరాజు విజయవాడ నుంచి సునీల్ అనే వ్యక్తిని తీసుకొచ్చి అక్కడ ఇల్లు కట్టించి ఉంచాడు. వాట్సాప్?లో జీవో కాపీలు : కొన్నాళ్లకు అది ప్రభుత్వ భూమి అని తెలియడంతో దాన్ని వదులుకున్నాడు. సునీల్ అనే వ్యక్తికి కూడా రామకృష్ణరాజు అందుబాటులోకి రాలేదు. విషయం తెలుసుకున్న నిమ్మల కుటంబం ఆ భూమిని తమ ఆధీనంలోనే ఉంచుకునేందుకు ప్రయత్నించారు. గతేడాది అక్టోబర్?లో దశరథ్ కుటుంబ సభ్యులు వేసిన రిట్ పిటిషన్?ను కోర్టు కొట్టివేసింది. అనంతరం అధికారులు అక్కడ ఉంటున్న సునీల్?ను ఖాళీ చేయించి ఇల్లు కూల్చేశారు. ఇల్లు కూల్చివేసి ఖాళీ చేయించినా, నిందితులు భూమిపై కన్నేసే ఉంచారు. కొన్ని రోజుల నుంచి ఆ సర్వే నంబర్?లోని 9.25 కుంటల భూమిని ప్రభుత్వం ఐదుగురికి ఇచ్చినట్లు జీవో కాపీలు ప్రత్యక్షం అయ్యాయి. గండిపేటకు చెందిన నిమ్మల రాజేశ్ గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల రామస్వామి, మంగా, నాగేశ్వర్‌రావు పేర్లపై జీవోలు వాట్సాప్ గ్రూప్‌లో ప్రచారం చేశారు. వీటిని గమనించిన గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు.




కేసు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు కోర్టు అనుమతితో నిమ్మల కుటుంబసభ్యుల ఇళ్లలో సోదాలు చేశారు. సోదాల్లో భాగంగా పలు కీలక డాక్యుమెంట్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గతేడాది అక్టోబర్ 30న అంటే కోర్టు రిట్ పిటిషన్?ను డెవలప్?మెంట్ కింద రూ.3.5 కోట్లకు ఆంధ్రప్రదేశ్ వినుకొండ మాజీ వైసీపీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆ భూమిని రెగ్యులరైజ్ చేపిస్తానని చెప్పాడని పోలీసులు వివరించారు. గండిపేటలోని భూమిని ప్రభుత్వం క్రమబద్ధీకరించిందంటూ నకిలీ జీవోలు సృష్టించి వాట్సాప్??లో వైరల్ చేశారు. తహసీల్దార్? ఫిర్యాదుతో నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. నకిలీ పత్రాలు తయారు చేసిన వేణు గోపాల్, నిమ్మల రాజేశ్?గౌడ్, సాయి కిరణ్‌లను అరెస్ట్ చేశాం. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు, బొల్లా రమేశ్ పరారీలో ఉన్నారు. బ్రహ్మ నాయుడి ఖాతా నుంచి రెండు విడతల్లో రూ.1.25 కోట్లు ట్రాన్స్‌ఫర్ అయినట్లు గుర్తించాం. బొల్లాపై నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశాం. - సీహెచ్ శ్రీనివాస్, శేరిలింగంపల్లి డీసీపీసచివాలయంలో అసిస్టెంట్ కలెక్టర్‌నంటూ నమ్మించి : తన ఖాతా నుంచి నిమ్మల కుటుంబంలోని ఒక ఖాతాకు రూ.కోటి, మరో ఖాతాకు రూ.25 లక్షలు బదిలీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. మిగితా డబ్బు నిమ్మల కుటుంబంలోని మరికొందరికి బొల్లా రమేశ్? బదిలీ చేసినట్ల పోలీసులు తెలిపారు. ఈ మొత్తం వ్యవహారానికి రాధాకృష్ణ అనే వ్యక్తి మధ్యవర్తిత్వం చేసినట్లు గుర్తించారు. సూర్యాపేటకు చెందిన రాధాకృష్ణ అనే వ్యక్తి సచివాలయంలో అసిస్టెంట్ కలెక్టర్?గా పని చేస్తున్నానని అందరినీ నమ్మించినట్లు వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటి వరకు నిమ్మల రాజేష్ గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల సాయికిరణ్?లను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేశ్?, సునీల్, రాధాకృష్ణ సహా మరికొందరిని పట్టుకునేందుకు నాలుగు పోలీస్ బృందాలు ఏర్పాటు చేసినట్లు డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు, ఫోర్జరీ భూ పత్రాలు, ధ్రువీకరణ లేని వాట్సాప్ సోషల్ మీడియా సందేశాలను నమ్మవద్దని సైబరాబాద్ పోలీసులు ప్రజలకు సూచిస్తున్నారు. భూముల కొనుగోలు లేదా లావాదేవీలకు ముందు సంబంధిత రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల వద్ద పూర్తి ధ్రువీకరణ చేసుకోవాలని కోరుతున్నారు.

# యువతకు గుడ్ న్యూస్ - 91 వేల మందికి రాజీవ్ యువవికాసం

**హైదరాబాద్, మే30:** తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి రూ.2546.24 కోట్లతో వార్షిక రుణ ప్రణాళికను ఆమోదించినట్లు ట్రైకార్ ఎండీ బీఎం సంతోష్ తెలిపారు. ఇందులో రూ.2085 కోట్ల సబ్సిడీ, రూ.461.24 కోట్ల బ్యాంకు రుణం ఆధారంగా పథకాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. రాజీవ్ యువవికాసం కింద 91,687 మందికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేయనున్నారు. శుక్రవారం ట్రైకార్ బోర్డు సమావేశం జరిగింది. ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్యనాయక్, అధికారులు లక్ష్మీ ప్రసాద్, శంకర్ రావు పాల్గొన్నారు. నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు : ఈ సందర్భంగా ఎండీ బీఎం సంతోష్ మాట్లాడుతూ వార్షిక ప్రణాళికతో 1,36,184 మంది గిరిజన యువతకు లబ్ధి చేకూర్చనున్నట్లు తెలిపారు. రాజీవ్ యువవికాసం, ఆదిమ గిరిజనులకు జీవనోపాధి, గ్రామీణ రవాణా పథకం, గిరిజన రైతు లకు యాంత్రీకరణ పథకం, క్యూర్ ప్రాంతంలో ఆటోల రెట్రోఫిటింగ్, సీఎంఎస్టీఈఐ, ఇందిరా సౌరగిరి జలవికాసం, నివివరించారు. చరణ ఎలా ఉంటుందంటే? : -రాజీవ్ యువవికాసం కింద 91,687 మందికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలి. దీనికోసం రూ.1225.79 కోట్లు కేటాయించారు. ఇందులో రాయితీ రూ.1000 కోట్లు, మిగతా రూ.225.79 కోట్లు బ్యాంకు రుణం. క్యూర్ ఏరియాలో 7500 మంది లబ్ధిదారుల ఆటోలను 100 శాతం రాయితీతో రెట్రోఫిటింగ్ కింద విద్యుత్తు వాహనాలుగా మార్చుతారు. రూ.150 కోట్లతో ఈ పథకం అమలు అవుతుంది. 13,897 మందికి జీవనోపాధి పథకం అమలు అవుతుంది. మొత్తం వ్యయం రూ.521.24 కోట్లు. బ్యాంకు రుణం 311.24 కోట్లు. ఇందులో రాయితీ రూ.210 కోట్లు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు సీఎంఎస్టీఈఐ కింద 100 యూనిట్లు మంజూరు చేయనున్నారు. మొత్తం రూ.200 కోట్లతో పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో సబ్సిడీ రూ.50 కోట్లు, బ్యాంకు రుణం రూ.130 కోట్లు. లబ్ధిదారులు రూ.20 కోట్లు భరించాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన యువత నైపుణ్యాభివృద్ధికి రూ.75 కోట్లు ఖర్చు చేయనుంది. ఇందులో 13,000 మంది లబ్ధిదారులకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నారు. ఇందిరా జలవికాసం కింద 10,000 మంది లబ్ధిదారులకు రూ.600 కోట్ల ఖర్చుతో సోలార్ బోరుబావులతో పాటు పోడు భూములను సాగుయోగ్యంగా మార్చి నీటి వసతి కల్పిస్తున్నారు.



# కాళేశ్వరం మరమ్మతులపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



**పెద్దపల్లి జిల్లా:** హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని విమర్శించారు. ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దత్తాత్రేయ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం నీరు లేకపోవడం ఆందోళనకర విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.


# మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే.. నిత్యం ప్రజల మధ్య ఉండండి




**హైదరాబాద్:** కేసీఆర్ మళ్లీ రావాలి.. రాష్ట్రం మొత్తం ఇదే నినాదం మార్మోగుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి ముషీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. హామీల అమలు గురించి ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి పండపెట్టి తొక్కుతాం.. గోటీలు ఆడుతా అంటుండు. మిమ్మల్ని ప్రజలు పండపెట్టి తొక్కే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. పార్టీలో కష్టపడి పని చేసే వారికి సముచిత స్థానం లభిస్తుందన్నారు. కేసీఆర్ అద్భుతమైన పాలన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల గౌరవాన్ని పెంచిందన్నారు. గులాబీ జెండా శ్రీరామరక్ష.. .. ప్రజా సమస్యలపై ముందుండి పోరాడండి అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ఇంధన ధరల పెరుగుదల.. జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం

**హైదరాబాద్, మే30:** దేశంలో ఇంధన ధరల రేట్లు పెరుగుతున్నాయి. నాలుగు రోజులకు ఒకసారి చమురు సంస్థలు పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచుతున్న పరిస్థితి. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇంధన ధరల పెరుగుదల చోటుచేసుకుంటోంది. ఈ నేపథ్యంలో ఇంధన ధరల భారాన్ని తగ్గించు కునేందుకు ఇప్పటికే ప్రభుత్వాలు పొదుపు చర్య లు ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజారవాణా వ్యవస్థ వినియోగం, నోవెహికల్ డే వంటి విధానాలను అనుసరిస్తున్నారు. ఈ క్రమంలోనే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( జీహెచ్ఎంసీ ) కీలక నిర్ణయం తీసుకుంది. ఎలక్ట్రిక్ కార్లు కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీ పాలకమండలి ఏర్పాటైన తర్వాత జీహెచ్ఎంసీ మేయర్ , డిప్యూటీ మేయర్‌తో పాటుగా అధికారుల కోసం ఎలక్ట్రిక్ కార్లు కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మూడు కార్పొరేషన్ల ప్రత్యేకాధికారి జయేష్ రంజన్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. డ్రైవర్ కమ్ ఓనర్, అద్దె ప్రాతిపదికన జీహెచ్ఎంసీ కార్లు ఉపయోగిస్తోంది. వీటి స్థానంలో తొలి దశలో 45 ఎలక్ట్రిక్ కార్లు కొనాలని స్టాండింగ్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు, మేయర్ , డిప్యూటీ మేయర్‌తో పాటుగా కమిషనర్, అడిషినల్ కమిషనర్, జోనల్, డిప్యూటీ కమిషనర్ల కోసం వీటిని వినియోగించనున్నారు. మరోవైపు ఎలక్ట్రిక్ కార్లు కొనాలనే జీహెచ్ఎంసీ ఆలోచన ఇప్పటిది కాదు. గతంలోనే ఈ ఆలోచన చేసినప్పటికీ.. పలు కారణాలతో ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. డిప్యుటేషన్‌పై ఎలక్ట్రికల్ ఇంజనీర్లుమరోవైపు ఎల్ఈడీ వీధి దీపాల ఏర్పాటు, స్ట్రీట్ లైట్ల నిర్వహణపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో వీటి డిప్యూటేషన్ మీద తీసుకోవాలని స్టాండింగ్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అలాగే బడాబజార్ నుంచి మౌలాకా చిల్లా వరకూ 40 అడుగుల రహదారి విస్తరణకు ఆమోదం తెలిపారు. చిల్లా నుంచి భవానీ నగర్ వరకూ 60 ఫీట్ రోడ్డ విస్తరణకు కూడా గ్రీన్ సిగ్నల్ లభించింది. అంబర్ పేట్ అలీ కేఫ్ వద్ద అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిక్ కేబుల్ మార్పు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. జల్ పల్లి సర్కిల్ భవన నిర్మాణానికి కూడా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.



# మే 31 నుంచి ధవళేశ్వరం కాలువలకు నీటి విడుదల



**తూర్పుగోదావరి జిల్లా:** నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగు నీటి సరఫరాపై కీలక నిర్ణయాలు తీసు కున్నారు. మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.

# 29 గ్రామాలు, 9 జోన్లు - భూసమీకరణలో సీఆర్డీఏ సంస్కరణలు

**అమరావతి, మే 30:** రాజధాని ప్రాంతంలో భూసమీకరణ పథకం (ఎల్‌పీఎస్)ను మరింత వేగంగా, పారద ర్శకంగా అమలు చేసేందుకు సీఆర్డీఏ వ్యూ హాత్మక నిర్ణయం తీసుకుంది. మొదటి విడతలో భూసమీకరణ పూర్తయిన 29 గ్రామాలను 9 జోన్లుగా విడదీసి ఒక్కో జోన్‌కు ఒక డిప్యూటీ కలెక్టర్ చొప్పున బాధ్యతలు అప్పగించింది. రెండో విడత ఎల్‌పీఎస్ గ్రామాలను 8 యూనిట్లుగా ఏర్పాటు చేసి అక్కడి పనులను పరుగులు పెట్టించనుంది. జోనల్ కార్యాలయా లకు సిబ్బంది కేటాయింపు: కొత్తగా ఏర్పాటు చేసిన జోనల్ కార్యాలయాల్లో పనిచేసేందుకు తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను తిరిగి సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఎన్నెస్పీ, ఆర్-1 జోన్, సీఆర్డీఏ ఎల్‌పీఎస్



విభాగాలతో పాటు గుంటూరు, పల్నాడు జిల్లా యంత్రాంగంతో సమన్వయం కోసం, భూసేకరణ వ్యవహారాల కోసం ప్రత్యేక అధికారిని నియమించారు.పర్యవేక్షణ పటిష్ఠం: రాజధాని అభివృద్ధి, ఎల్‌పీఎస్ ప్రక్రియ వేగం పెంచడం, రైతులకు నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో కమిషనర్ విజయరామరాజు ఈ మార్పులు చేశారు. ఇంజినీరింగ్, భూసమీకరణ, భూసేకరణ, అభివృద్ధి పనులు, రైతు సేవల విభాగాలకు వేర్వేరుగా ప్రత్యేకాధికారులను నియమించడంతో పర్యవేక్షణ వ్యవస్థ న్యం: రాజధాని విస్తరణలో భాగంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని 7 గ్రామాల్లో రెండో విడత భూసమీకరణ చేపట్టారు. మొదట్లో రైతుల అనుమానాలు తీర్చడంలో ఆలస్యం కావడంతో ఆశించిన మేర భూమి రాలేదు. దీంతో గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన 8 యూనిట్లకు 8 మంది ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లను నియమించారు. వారికి సరిపడా సిబ్బందిని ఇచ్చి ప్రతి రోజూ పురోగతి సమీక్షిస్తున్నారు. సమస్యలు వచ్చిన చోటే పరిష్కారం చూపే ఏర్పాటుతో పనులు ఊపందుకున్నాయి.

# ఏపీలో ప్రభుత్వ టీచర్లకు పండగే.. 11వేలమందికి ఊరట, కీలక నిర్ణయం!

**అమరావతి, మే 30:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ టీచర్లకు ఊరట దక్కేలా కీలక నిర్ణయం తీసుకోబోతు న్నట్లు తెలుస్తోంది. ఎంతోకాలంగా ఉపాధ్యా యులు కోరుతున్న విధంగా పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్‌ను అమలుచేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. మొత్తం 11వేలమందికి మేలు జరుగుతుందని చెబుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2002, 2003 నోటిఫికేషన్ల ద్వారా 2004 తర్వాత భర్తీ అయిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్) అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. టీచర్ల వినతుల్ని పరిశీలించిన ప్రభుత్వం దీనిపై సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఓపీఎస్‌కు సంబంధించిన ఫైల్ సీఎంవోకు పంపినట్లు తెలుస్తోంది.. ఇప్పటికే ప్రక్రియను ప్రారంభి




ంచారని చెబుతున్నారు. త్వరలోనే ఓపీఎస్‌పై అధికారిక ఉత్తర్వులు వస్తాయంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 సెప్టెంబరు 1 నుంచి సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) అమల్లోకి వచ్చింది. అయితే అంతకముందు ఉద్యోగాల్లో చేరిన వారికి మాత్రమే ఓపీఎస్ ( పాత పెన్షన్ స్కీం) విధానం అమలు చేస్తున్నా రు. అయితే గత కొంతకాలంగా సీపీఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. కానీ 2002, 2003 నోటిఫికేషన్ల ద్వారా దాదాపు 11 వేల మంది టీచర్లు ఉద్యోగాలు పొందగా.. కొన్ని కారణాలతో 2004 తర్వాత ఉద్యోగాల్లో చేరారు. అందుకే ఈ ఉపాధ్యాయులంతా సీపీఎస్ పరిధిలోకి వచ్చారు. తామంతా సీపీఎస్ అమలు కంటే ముందే విడుదలైన నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు వచ్చాయని.. తమకు ఓపీఎ స్ అమలు చేయాలని కోరుతున్నారు. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం 2002, 2003లో నోటిఫికేషన్లు విడుదల య్యాయనే అంశాన్ని ప్రామాణికంగా తీసుకుని పాత పెన్షన్ స్కీం అమలు చేయాలని నిర్ణయి ంచినట్లు తెలుస్తోంది. వీరందరికి సీపీఎస్ అమలు తేదీకంటే ముం దుగానే విడుదలైన నోటిఫికేషన్లద్వారా నియా మకాలు జరిగాయి. అందుకే 2002, 2003 నోటిఫికేషన్ల టీచర్లకు పాతపెన్షన్ విధానాన్ని వర్తింపజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 11వేల మంది టీచర్లకు ఓపీఎస్ అమలుకానుంది.. వారందరికి ఊరట దక్కనుంది. ఏపీ ప్రభుత్వం త్వరలోనే దీనిపై తుది నిర్ణయం తీసుకున్న తర్వాత అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశం ఉంది.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## డీఎస్సీ నిర్వహణపై ఆరోపణలు అవాస్తవం


**అమరావతి:** డీఎస్సీ నిర్వహణపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టం చేశారు. డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించినట్లు తెలిపారు. డీఎస్సీలో మెరిట్ ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేశామని ఆయన పేర్కొన్నారు. మొత్తం 16, 347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు వెల్లడించారు.ఈ నియామక ప్రక్రియకు రాష్ట్రవ్యాప్తంగా 3.36 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని శశిధర్ తెలిపారు. డీఎస్సీ నియామక ప్రక్రియపై 226 కేసులు దాఖలైనప్పటికీ, కేవలం 148 రోజుల్లోనే నియామకాలను పూర్తి చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. 154 టీసీఎస్ అయాన్ ) కేంద్రాల్లో విజయవంతంగా పరీక్షలను నిర్వహించినట్లు కోన శశిధర్ తెలిపారు.డీఎస్సీ ప్రశ్నాపత్రాన్ని ఎవరూ మానిప్యులేట్ చేయలేరని స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రం తయారీ నుంచి పరీక్ష నిర్వహణ వరకు పూర్తి స్థాయిలో భద్రతా




ప్రమాణాలను పాటించినట్లు వివరించారు. ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలను యాక్సెస్ చేసే అవకాశం కేవలం ఇద్దరు సీనియర్ అధికారులకు మాత్రమే ఉంటుందని తెలిపారు. క్వశ్చన్ బ్యాంక్ పాస్‌వర్డ్‌లు ప్రతిరోజూ మారుతూ ఉండటంతో భద్రత మరింత కఠినంగా ఉంటుందని చెప్పారు. ఆ ఇద్దరు అధికారులు మాత్రమే టీసీఎస్ (ఎజూ) సిస్టంలో ప్రశ్నలను అప్‌లోడ్ చేస్తారని, పరీక్ష రోజు ప్రశ్నాపత్రం జంబుల్డ్ రూపంలో అభ్యర్థులకు అందుతుందని పేర్కొన్నారు. ప్రశ్నలు ఎన్‌క్రిప్ట్ చేయబడిన విధంగా ఉంటాయని, వాటిని డీకోడ్ చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు.

## మహానాడు విజయవంతం.. నేతలు, కార్యకర్తలకు సీఎం చంద్రబాబు అభినందనలు

**అమరావతి, మే 30:**



హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు విజయంపై టీడీపీ జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో మహానాడు కార్యక్రమం నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించిందని పేర్కొన్నారు. మహానాడును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణ టీడీపీ సీనియర్ నేత బక్కని నర్సింహులు చేసిన కొన్ని వ్యాఖ్యలు సరికావు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగు జాతి ఒక్కటే.. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు. టీడీపీ పుట్టిందే తెలంగాణ గడ్డపై, తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది. టీడీపీ ఆవిర్భావం తర్వాత తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు పడ్డాయి. తెలంగాణలో ఉత్సాహంగా మహానాడు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. మహానాడులో ఆమోదించిన 33% మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని అన్నారు.

# బెబ్బులి రీ ఎంట్రీ - భయాందోళనలో ప్రజలు


**తూర్పుగోదావరి జిల్లా:** గడిచిన నాలుగు నెలలుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వాసులను పెద్దపులి హడలెత్తిస్తోంది. దీంతో స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అటవీశాఖ అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా బెబ్బులిని బంధించలేకపోతున్నారు. ప్రతిసారి వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ అధికారులకు చుక్కలు చూపిస్తోంది. అంతేకాక మరోవైపు మళ్లీ దాడులు చేస్తూ భయాందోళనలకు గురి చేస్తోంది.ఇటీవల రాత్రి వేళల్లో పశువులపై దాడి చేస్తూ పోలవరం జిల్లాలో తిరుగుతూ కలకలం రేపుతోంది. ఇప్పటివరకు రాజమహేంద్రవరం అటవీ పరిధిలో సంచరించిన బెబ్బులి రూటు మార్చింది. తాజాగా మళ్లీ గంగవరం మండలంలోకి ప్రవేశించింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. శుక్రవారం నాడు ఏలేరు రిజర్వాయర్ బ్యాక్ వాటర్, ఆర్ధీపురం పరిసరాల్లో సంచరించింది. గతంలో పులిని బంధించినపుడు దాని మెడకు రేడియో కాలర్ పరికరాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో బెబ్బులి ఎక్కడుందనే కచ్చిత వివరాలను తెలుసుకుంటున్నారు.వేములోవలో ప్రజలను అప్రమత్తం చేస్తున్న అటవీ అధికారులు ఈ



క్రమంలో సీసీఎఫ్ డాక్టర్ జ్యోతి, డీఎఫ్‌వో సునీల్ కుమార్, సబ్‌డీఎఫ్‌వోలు అనూష, వెంకట సుబ్బారెడ్డి, అనూష, రేంజర్ శ్రీనివాస రావు, పలువురు అటవీశాఖ సిబ్బందితో కలిసి ఏలేరు బ్యాక్‌వాటర్ పరిసరాల్లో పర్యటించారు. స్థానిక గ్రామాలైన ఆర్ధీపురం, ఒడ్డిచెరువు, వేములోవ, పిడతమామిడి ప్రజలను అప్రమత్తం చేశారు. నాలుగు నెలల్లో 20 పశువులపై పెద్ద పులి దాడి చేసిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.రాత్రి, తెల్లవారుజాము సమయాల్లో ప్రజలు ఒంటరిగా అడవి వైపు వెళ్లవద్దని అధికారులు తెలిపారు. పశువులను బయటకు వదలొద్దని విజ్ఞప్తి చేశారు. బెబ్బులి దాడిలో మృతి చెందిన పశువులకు నష్టపరిహారం అందిస్తామని ప్రకటించారు. పులి కనిపించినా, విసర్జన అవశేషాలు, పులి పాదముద్రలు, పశువులపై దాడులు, అసాధారణ వన్యప్రాణి కదలికలు గమనించినా వెంటనే సమీప అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలని చెప్పారు. నిర్ధారణలేని సమాచారాన్ని, వదంతులను ప్రచారం చేయవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు.సురక్షితంగా బంధించే ందుకు చర్యలు : పాపికొండలు ప్రాంతంలో పులిని సురక్షితంగా బంధించేందుకు అటవీశాఖ పటిష్టచర్యలు తీసుకుందని రాజమహేంద్రవరం సర్కిల్ సీసీఎఫ్ డా.టి. జ్యోతి పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో వాతంగి, కొండలింగంపర్తి బీట్ ప్రాంతాల్లో పులి తొమ్మిది పశువులను చంపినట్టు సమాచారం అందిందని తెలిపారు. వెంటనే అటవీశాఖ అధికారులు పరిహారం అందజేశారని వివరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రధాన ముఖ్యఅటవీ సంరక్షణాధికారి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పరు.క్షేత్ర స్థాయిలో సమర్థవంతమైన సమన్వయం, ప్రజల భద్రత, పులిని సురక్షితంగా బంధించేందుకు అవసరమైన ఆదేశాలు ఎప్పటికప్పుడు జారీ చేస్తున్నారని డా.టి. జ్యోతి వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో బెబ్బులిని పట్టుకునేందుకు ప్రత్యేక రెస్క్యూ టీమ్‌లు రంగంలోకి దిగాయని చెప్పారు. వీలైనంత త్వరలో దానిని బంధిస్తామని డా.టి. జ్యోతి వివరించారు.మూడు సంవత్సరాల మగపులి : సుమారు మూడు సంవత్సరాల మగపులి 2026 జనవరిలో తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించిందని అధికారులు తెలిపారు. ఈ బెబ్బులిని ఫిబ్రవరి ఆరో తేదీన తూర్పుగోదావరి జిల్లా కూర్మాపురంలో సురక్షితంగా బంధించి, విశాఖలోని యానిమల్ రెస్క్యూ సెంటర్‌కు తరలించామని చెప్పారు. ఆవాస అనుకూలత, ఆహార లభ్యత, సంరక్షణ అవకాశాలపై శాస్త్రీయ అంచనాల ఆధారంగా కమిటీ ఏకగ్రీవంగా పులిని రంపచోడవరం డివిజన్ పరిధిలోని పాపికొండ జాతీయవనంలో విడుదల చేయాలని సిఫార్సు చేసిందని వివరించారు. ఈ మేరకు ఫిబ్రవరి నెల 14న దానికి నిరంతర పర్యవేక్షణ కోసం రేడియో కాలర్‌ను అమర్చి కొండమొదలు సమీపంలోని చేశామన్నారు. అప్పటి నుంచి పోలవరం జిల్లా ప్రజలను హడలెత్తిస్తుందని వెల్లడించారు.

# విశాఖకు రూ.1500 కోట్ల ప్రాజెక్టులు: ఎంపీ శ్రీభరత్

**విశాఖపట్నం:** కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించేందుకు దిశ సమావేశం ఒక మంచి వేదికగా నిలుస్తోందని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. దిశ సమావేశంలో 33 విభాగాలకు చెందిన అధికారులతో పలు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు.అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్న విశాఖపట్నాన్ని అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళున్నామని ఆయన పేర్కొన్నారు. అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద విశాఖకు రూ.1,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరైనట్లు వెల్లడించారు. మధురవాడ జోన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా, నగర నీటి పంపిణీ వ్యవస్థ బలోపేతం వంటి కీలక ప్రాజెక్టులు చేపడుతున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టుల పురోగతిపై దిశ సమావేశంలో సమీక్షించినట్లు తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖలో అభివృద్ధి పనులు మందగించాయని, అనేక కీలక ప్రాజెక్టులు పక్కనపెట్టబడటంతో వాటి వ్యయం ప్రస్తుతం భారీగా పెరిగిందని



శ్రీభరత్ విమర్శించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిన ప్రాజెక్టులను ఇప్పుడు కొత్త పథకాల ద్వారా తిరిగి వమారుతున్నాయని విశాఖ ఎంపీ శ్రీభరత్ ఖందుకు తీసుకువస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాలు కీలకంగా మారుతున్నాయని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. దిశ సమావేశంలో 33 విభాగాల అధికారులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారువిశాఖ నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కోసం మరో సారి అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద ప్రతిపా దనలు సమర్పిస్తున్నామని చెప్పారు. అలాగే విశాఖ బీచ్‌లలో లభించే ఖనిజ సంపదను త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ, దిశ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి అంశాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించామని, విశాఖ అంతర్జాతీయ గుర్తింపు పొందే దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశ సమావేశాలు నిర్వహించడం వల్ల అభివృద్ధి కార్యక్రమాల అమలులో మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని గణబాబు తెలిపారు.

## స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్రలో మంత్రి సంధ్యారాణి ప్రత్యేక కార్యక్రమాలు

**అమరావతి:** స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సాలూరు మెంటాడ వీధిలోని 1, 2 వార్డుల్లో కాలువలు, వీధుల పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమవుతూ వీధుల్లో అరుగులపై కూర్చొని మహిళలతో కలిసి కాఫీ తాగారు. ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంగా మంత్రి స్కూటర్‌పై కార్యక్రమ స్థలానికి చేరుకోవడం ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఖరీఫ్-2026 సీజన్‌కు రైతులకు భారీ ఎత్తున రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లాలో ఖరీఫ్ సాగుకు అవసరమైన 22,348 క్వింటాళ్ల వరి విత్తనాలను సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. ఇందులో 8,883 క్వింటాళ్ల వరి విత్తనాలను గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 50 శాతం రాయితీతో పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, పచ్చిరొట్ట



ఎరువుల విత్తనాలు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 802 టార్పాలిన్లు, 14 ఆయిల్ ఇంజన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. సాలూరు నియోజకవర్గ రైతులకు 8,100గ్రావీణూ కిట్లను కూడా పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు భూమిలో తేమ నిల్వ ఉండి, రైతుల ఆదాయం పెరగడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

# భూమి, గాలి, సముద్రంలోనూ భవిష్యత్తులో యుద్ధాలు- ఆపరేషన్ సింధూర్ 2.0కి రెడీ: భారత ఆర్మీ చీఫ్



**న్యూ ఢిల్లీ :** జాతీయ సంకల్పాన్ని కచ్చితత్వంతో, దృఢ నిశ్చయంతో ఎలా వ్యక్తపరచవచ్చో 'ఆపరేషన్ సిందూర్' ఒక ప్రమాణాన్ని నెలకొల్పిందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. రెచ్చ గొట్టే చర్యలకు భారత్ ఇచ్చే ప్రతిస్పందనను ఆపరేషన్ సిందూర్ నిర్వచించిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని ఖడక్‌వాస్లాలోని ఎన్‌డీఏలో జరిగిన 150వ కోర్సు పాసింగ్ అవు ట్ పరేడ్‌కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు."ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది. తాత్కాలికంగా ఘర్షణలు ఆగిపోయాయి. ఒకవేళ ఆపరేషన్ సింధూర్ 2.0 జరిగితే దానికోసం దేశ త్రివిధ దళాలు పూర్తిగా సన్నద్ధమవుతున్నాయి. ప్రస్తుతం, మేము త్రివిధ దళాల మధ్య సమన్వయాన్ని పెంచుకోవడం, తదుపరి యుద్ధానికి సన్నద్ధం కావడంపై దృష్టి సారిస్తున్నాం. యుద్ధభూమి 24 గంటలూ పారదర్శకంగా ఉంటుంది. ప్రతి కదలిక అవతలి వారికి తెలిసిపోతుంది. అందువల్ల దళాల మోహరింపు, వినియోగం, సరిహద్దు ప్రాంతాల్లోని దేశ సైనికులను, పౌరులను రక్షించడానికి అవసరమైన రక్షణ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. నేటి యుద్ధాలు సరిహద్దుల నుంచి రావు. ఆపరేషన్ సిందూర్ దేశ సంకల్పాన్ని, క్రమబద్ధమైన, కచ్చితమైన, ప్రయోజనాత్మకమైన ప్రతిస్పందనను అందించడంలో సాయుధ దళాల సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ఈ ఆపరేషన్ సమీకృత ప్రణాళిక, రియల్ టైమ్ ఇంటెలిజెన్స్, కచ్చితమైన లక్ష్య నిర్దేశం, పటిష్టమైన రక్షణ, సురక్షితమైన కమ్యూనికేషన్లు, వివిధ రంగాల మధ్య సమన్వయం ప్రాముఖ్యతను తెలియజేసింది.-- జనరల్ ఉపేంద్ర ద్వివేది, భారత ఆర్మీ చీఫ్'భూమి, గాలి, సముద్రంలోనూ భవిష్యత్తులో యుద్ధాలు'భవిష్యత్ సంఘర్షణలు కేవలం సంప్రదాయ యుద్ధభూములకే పరిమితం కావని ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అభిప్రాయపడ్డారు. భూమి, గాలి, సముద్రం, అంతరిక్షం, సైబర్, విద్యుదయస్కాంత రంగాలలో కూడా యుద్ధాలు జరుగుతాయన్నారు. ఈ మార్పుల పట్ల భారత సైన్యానికి పూర్తి అవగాహన ఉందని స్పష్టం చేశారు. పరివర్తన దశాబ్దంలో భాగంగా తాము భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే శక్తిగా రూపాంతరం చెందుతున్నామని వెల్లడించారు. ఇందులో యువతరం పాత్ర కీలకమని అభిప్రాయపడ్డారు. ప్రతి జవాన్‌కు డ్రోన్ నడపడం తెలిసి ఉండాలని, అందుకు సంబంధించిన శిక్షణ అకాడమీ లలో, ట్రైనింగ్ సెంటర్లలో ఇస్తారని తెలిపారు. తాను గతేడాది డిసెంబర్‌లో ఎన్‌డీఏకి వచ్చిన పుడు ఆర్మీ శిక్షణా బృందానికి వ్యక్తిగతంగా 4-6 పెద్ద డ్రోన్‌లు, సిమ్యులేటర్‌లను అందించానని గుర్తు చేసుకున్నారు. ఎందుకంటే క్యాడెట్లు ఇక్కడి నుంచి యుద్ధభూమికి వెళ్లినప్పుడు అక్కడ చాలా డ్రోన్‌లు ఉంటాయని, ఈ నైపుణ్యం నేర్చుకోకపోతే వాటిని అర్థం చేసుకోవడం వారికి చాలా కష్టమవుతుందన్నారు.సైనిక రంగంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుంది : ఆర్మీ చీఫ్‌అలాగే సైనిక రంగంలో ఏఐ ప్రాధాన్యతను ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది వివరించారు. "కృత్రిమ మేధ ఎందుకు అవసరమో పరిశీలిద్దాం. నియంత్రణకు మించిన వనరులు ఉన్నప్పుడు వాటన్నింటినీ ఒకేసారి నిర్వహించలేం. రెండోది పరిశీలించడం (అబ్జర్వ్), దిశానిర్దేశం చేయడం (ఓరియంట్), నిర్ణయించడం (డిసైడ్), చర్య తీసుకోవడం (యాక్ట్ ) అనే ఓడీఏ సైకిల్ ఉంది. ఒకటి కంటే ఎక్కువ సైకిల్స్ ఒకేసారి పనిచేస్తున్నప్పుడు మీరు ఎలా స్పందిస్తారు?. అందువల్ల యుద్ధ వేగం చాలా ఎక్కువగా ఉన్నప్పుడు త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడానికి మీ వనరులలోనే అదనపు మద్దతు అవసరం. ఈ ప్రత్యేక మనకు ఎస్-ఎల్ఎంలు, ఎల్ఎల్ఎంలు ఉన్నా యి. ఈ రెండూ మనం వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడతాయి. వనరుల హేతుబద్ధీకరణ, వినియోగం వంటివి నేటి ప్రపంచంలో చాలా వేగంగా జరుగుతున్నాయి. యుద్ధంలో అనేక డ్రోన్లను వాడుతున్నారు. అందుకే డ్రోన్లను ఎదుర్కొనే పరికరాలు అవసరం. యుద్ధ భూమిలో ఉన్న వనరులు అపారమైనవి. అటువంటి వనరులను నిర్వహించడానికి మీకు ఒక రకమైన ఆటోమేషన్ అవసరం. అందుకే సైనిక రంగంలో కృత్రిమ మేధ చాలా కీలక పాత్ర పోషిస్తుంది." అని ద్వివేది అభిప్రాయపడ్డారు. "నేషనల్ డిఫెన్స్ అకాడమీ 150వ కోర్సు పాసింగ్ అవుట్ పరేడ్‌కు సమీక్షా అధికారిగా ఈ రోజు ఇక్కడ ఉండటం నాకు గర్వంగా ఉంది. ప్రగాఢమైన వ్యక్తిగత భావోద్వేగాన్ని కలిగిస్తోంది. ఈ రోజు 18 మంది మహిళా క్యాడెట్లతో సహా 353 మంది క్యాడెట్లు ఈ గొప్ప సంస్థ నుంచి ఉత్తీర్ణులయ్యారు. ఇది అకాడమీకి, సాయుధ దళాలకు, దేశానికి అపురూపమైన క్షణం. మీరు ఆర్మీ యూనిఫాం ధరించడానికి సిద్ధమవుతుండగా, నేను నా యూనిఫాం తీసివేయడానికి సిద్ధమవుతున్నాను. నేను మీకు కచ్చితంగా చెప్పగలను. మీరు ఇక్కడ ప్రారంభించేది శాశ్వతంగా నిలిచిపోతుంది. ఎన్‌డీఏ కోర్సులో ఉత్తీర్ణులైన 12 మిత్ర విదేశాలకు చెందిన 24 మంది క్యాడెట్లకు అభినందనలు. మీరు విభిన్న నేలల నుంచి వచ్చారు. కానీ ఒకే నేల, ఒకే విలువలతో ఇక్కడి నుంచి వెళ్తున్నారు. " అని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు.

# మండుటెండలో నిరాహార దీక్ష ప్రారంభించిన మనోజ్ జారంగే



**ముంబై:** మరాఠా కోటా కార్యకర్త మనోజ్ జారంగే పాటిల్ మరోసారి నిరవధిక నిరాహార దీక్షకు దిగారు. మహారాష్ట్రలోని జల్నా జిల్లా అంతర్వాలి సరతి గ్రామంలో మండుటెండల మధ్య ఆయన శనివారంనాడు నిరసన దీక్షకు కూర్చున్నారు. ఆయన చేసిన డిమాండ్లపై మహారాష్ట్ర ప్రభుత్వం చర్చలు సాగిస్తుండటంతో పాటు వాటిని సానుకూలంగా పరిశీలించగలమని శుక్రవారం రాత్రి హామీ ఇచ్చింది. అయినప్పటికీ తమకిచ్చిన హామీల అమలులో ఎడతెరిపి లేకుండా జాప్యం జరుగుతూ వస్తోందంటూ ఆయన దీక్షకు దిగారు. అంతర్వాలి సరతి గ్రామానికి చేరుకున్న జలవనరుల శాఖ మంత్రి రాధాకృష్ణన్ విఖే-పాటిల్ నిరసన దీక్షను విరమించాల్సిందిగా మనోజ్ జారంగేను కోరారు. కీలక డిమాండ్లు నెరవేర్చేందుకు మరింత సమయం ఇవ్వాలని ప్రభుత్వం తరఫున ఆయన కోరడంతో తొలి విడత చర్చలు విఫలమయ్యాయి. దీంతో మంచినీళ్లు, ఆహారం లేకుండా, మండుటెండను కూడా లెక్కచేయకుండా బహిరంగ ప్రదేశంలో జారంగే నిరసన దీక్షకు దిగారు. నిరసన ప్రదేశాన్ని ఎండ, ప్రమాదాల నుంచి రక్షణనిచ్చే ప్రదేశానికి మార్చాలని మంత్రి చేసిన విజ్ఞప్తిని కూడా ఆయన తోసిపుచ్చారు. గత ఏడాది ముంబై ఆజాద్ మైదానంలో నిరాహార దీక్ష సందర్భంగా తనకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుండటంపై మనోజ్ జారంగే అసంతృప్తితో ఉన్నారు. మరాఠా రిజర్వేషన్ ప్రక్రియ కింద కుంబి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని ఆయన ప్రశ్నించారు. నెలలోగా సతారా గెజిట్‌ను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కుల సర్టిఫికెట్, ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకు నిరాకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

# సోనియా గాంధీ కంటికి శస్త్రచికిత్స



**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, పార్టీ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ కంటికి ఇటీవల శస్త్ర చికిత్స జరిగింది. ఈ సర్జరీ నుంచి కోలుకున్న సోనియా గాంధీ తాజాగా ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. న్యూఢిల్లీలోని తన నివాసమైన10 జన్‌పథ్‌కు చేరుకున్నారు. కొద్ది రోజులుగా సోనియా అనారోగ్యంపై చాలా ప్రచారం జరిగింది. ఆమెకు ఏమైంది అనే విషయంలో ఎలాంటి ప్రకటనా రాలేదు. ఇదే సమయంలో ఇటీవల న్యూఢిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో చేరినట్లు ప్రచారం జరిగింది. ఆమె తనయుడు రాహుల్ గాంధీ కూడా సోనియా గాంధీని ఆస్పత్రిలో కలిసి వచ్చారు. అయితే, సోనియా గాంధీకి కంటి ఆపరేషన్ జరిగినట్లు తాజాగా వెల్లడైంది. ఈ ఆపరేషన్ తర్వాత కొద్ది రోజులపాటు ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నారు. ఆమె పూర్తిగా కోలుకున్న తర్వాత ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. సోనియా చాలాకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.

# రాజస్థాన్‌లో ఇసుక తుపాన్ బీభత్సం పట్టపగలే చిమ్మచీకట్లు!



**రాజస్థాన్:** రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం సృష్టించింది. చురు, బికనేర్ ప్రాంతాలను ఇసుక తుపాను అతలాకుతలం చేసింది. సునామీ తరహాలో భారీ ఈదురు గాలులతో నివాస ప్రాంతాలను ఇసుక ముంచెత్తింది. ఇసుక తుపానుకు వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తుపాను ధాటికి పట్టపగలే చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వర్షం కురిసింది. రాజస్థాన్‌లోని చురు, బికనేర్ ప్రాంతాల్లో వాతావరణం అకస్మాత్తుగా మారిపోయింది. ఆకాశాన్ని భారీ ధూళి మేఘాలు కమ్మేయడంతో పట్టపగలే రాత్రిని తలపించింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో భయంకరమైన ఇసుక తు ఫాను విరుచుకుపడింది. సుడిగాలిలా చెలరేగిన భారీ ధూళి మేఘాలు ఆకాశాన్ని పూర్తిగా కప్పేశాయి. విపరీతమైన వేగంతో గాలులు వీయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లపై కొద్ది మీటర్ల దూరం కూడా కనిపించని పరిస్థితి నెలకొనడంతో వాహనాలు హెడ్‌లైట్ల సాయంతో మెల్లగా కదిలాయి. ఇసుక తుపానుకు స్థానిక మార్కెట్లలో గందరగోళం నెలకొంది. బలమైన గాలులు, ఇసుక తుపాన్ నుంచి రక్షించుకునేందుకు ప్రజలు సురక్షిత ప్రాంతాలకరోడ్లపై కొద్ది మీటర్ల దూరం కూడా కనిపించని ు పరుగులు తీశారు. ఈ భీకర గాలులకు పలు ప్రాంతాల్లో చెట్లు, కరెంటు స్తంభాలు దెబ్బతిన్నాయి. ఇసుక తుపాను అనంతరం కొన్నిచోట్ల భారీ వర్షం కురిసింది. దట్టమైన ఇసుక తుఫాను, భారీ వర్షం కారణంగా స్థానికుల రోజువారీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సర్దార్‌షహర్ ప్రాంతంలో ధూళి మేఘాల తీవ్రత ఎక్కువగా కనిపించింది. ఆకాశాన్ని ఇసుక మేఘాలు పూర్తిగా కమ్మేయడంతో, పట్టపగలే దట్టమైన చీకట్లు అలుముకున్న దృశ్యాలు చూపరులను భయాందోళనలకు గురిచేశాయి.

# కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ జూన్3న ప్రమాణస్వీకారం




**కర్ణాటక :** తదుపరి సీఎంగా డీకే శివకుమార్ పేరు ఖరారైంది. జూన్ 3న లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ శనివారం తెలిపారు. వాస్తవానికి ఈ సాయంత్రం 4 గంటలకు జరగనున్న కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం (సీఎల్‌పీ) జరగనుంది. అయితే అందుకు ముందే ఈ కీలక ప్రకటన రావడం గమనార్హం.కాగా, డీకే శివకుమార్ ఈ రోజు ఉదయం లోక్‌భవన్‌లో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తో భేటీ అయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపైనే వీరిద్దరి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఎందుకంటే, గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ ఆదివారం ధర్మస్థలలో జరిగే ఉపరాష్ట్రపతి పర్యటనకు హాజరుకావాల్సి ఉంది. ఇందుకోసం ఆయన ఈ రోజే బెంగళూరు వెళ్తున్నారు. గవర్నర్ అందుబాటులో ఉండరనే ఉద్దేశంతోనే, సీఎల్పీ సమావేశానికి ముందే డీకే ఆయనతో భేటీ అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మంత్రివర్గంలో సిద్ధరామయ్య కొడుకుశివకువార్ సీఎం అయ్యాక, కొత్త మంత్రి వర్గంలో సిద్ధరామయ్య కుమారుడికి చోటు దక్కే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఎందకంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం దిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య, కొత్త క్యాబినెట్‌లో తన తరఫున మంత్రుల జాబితాను పార్టీ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ పరిశీలన కోసం అందించారు. అందులోనూ తన కుమారుడు, ఎమ్మెల్సీ డాక్టర్ యతీంద్రకు ఉపముఖ్యమంత్రి పదవితోపాటు, కీలక శాఖలు కేటాయించాలని ప్రత్యేకంగా కోరినట్లు తెలుస్తోంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, సిద్ధరామయ్య ప్రభుత్వంలోని మంత్రుల్లో దాదాపు సగం మందికి కొత్త మంత్రివర్గంలో చోటు దక్కకపోవచ్చని సమాచారం.సీఎం మార్పు వల్ల నో యూజ్కర్ణాటక కాంగ్రెస్? సర్కార్?పై బీజేపీ ఎంపీ, మాజీ సీఎం బసవరాజ్? బొమ్మై శనివారం విమర్శల వర్షం కురిపించారు. కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయడం వల్ల సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. అసలు రాష్ట్రంలో అర్థవంతమైన మార్పు వచ్చే అవకాశమే లేదని అభిప్రాయప డ్డారు. ప్రస్తుతం కర్ణాటక భారీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపించారు. సరైన పాలన లేకపోవడం, అభివృద్ధి శూన్యం కావడం వల్ల ప్రజల్లో, ముఖ్యంగా ఓబీసీ సామాజిక వర్గంలో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. వారి అసంతృప్తి భవిష్యత్ ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తుందని జోస్యం చెప్పారు."ప్రస్తుతం రాష్ట్రం భారీ రుణాల భారంతో కొట్టుమిట్టాడుతోంది. సుపరిపాలన, అభివృద్ధి లేక ప్రజల్లో నైరాశ్యం అలముకుంది. ప్రజలు, ప్రత్యేకించి ఓబీసీ వర్గం నిరంతరం నిరాశకు గురవుతున్నారు. అది ప్రభావం వచ్చే ఎన్నికల్లో కనిపిస్తుంది" అని బొమ్మై హెచ్చరించారు. సిద్ధరామయ్య మే 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత, కర్ణాటక కాంగ్రెస్?లో నాయకత్వ మార్పు, సంస్థాగత పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న తరుణంలో బొమ్మై ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.కాగా, సిద్ధరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ ఆమోదించడంతో పాటు మంత్రిమండలిని కూడా రద్దు చేశారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తయ్యే వరకు సిద్ధరామయ్యను ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరారు. కాగా సాయంత్రం జరగనున్న సీఎల్?పీ సమావేశంలో డీకే శివకుమాం?ను లాంఛనగా ముఖ్యమంత్రిగా ఎన్నుకునే అవకాశం కనిపిస్తోంది. ఇది కాస్త సజావుగా సాగితే, ఆ తర్వాత రాజ్యసభ నామినేషన్లు, ఎమ్మెల్సీ పదవులతో సహా కీలక నియామకాలను ఖరారు చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది.

# ఉగ్ర కుట్ర భగ్నం.. పాక్ ఐఎస్ఐతో సంబంధాలున్న 9 మంది అరెస్టు



**ఢిల్లీ :** దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులను సిద్ధమైన 9 మందిని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో నిందితులకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. నిందితులు ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారని చెప్పారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారని అన్నారు. వారి నుంచి పలు ఆయుధాలను చేసుకున్నామని చెప్పారు. అణు కేంద్రాలు, ఎయిర్‌పోర్టులు, రైల్వేస్టేషన్లు, పవర్‌ప్లాంట్ వంటి కీలకమౌలిక వసతులను ఈ ఉగ్రవాదులు టార్గెట్ చేశారని పోలీసులు తెలిపారు. భద్రతా దళాలను కూడా వారు టార్గెట్ చేసే యోచనలో ఉన్నారని అన్నారు. ఉగ్రమూకపై గత కొంతకాలంగా నిఘా పెట్టి తాజాగా అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఈ కుట్రలో పాక్ పాత్ర ఏ మేరకు ఉందీ అనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. నిధులు ఎవరు ఇస్తున్నారో? ఈ ముఠాకు విదేశీ హ్యాండ్లర్లు ఎవరో? తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

# యూపీ విద్యుత్ వినియోగదారులకు షాక్.



**లక్నో:** ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్ ధరలు పెంచింది. ఇంధన సర్దుబాటు ఛార్జీ విధానం కింద అదనపు సర్‌ఛార్జ్ విధించాలని ఉత్తర ప్రదేశ్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్ణయించింది. దీంతో జూన్ నెల నుంచి కరెంట్ బిల్లులు పది శాతం మేర పెరుగనున్నాయి. విద్యుత్ పంపిణీ సంస్థలకు పెరిగిన ఇంధనం, విద్యుత్ కొనుగోలు ఖర్చులను భర్తీ చేయడానికి అదనపు సర్‌ఛార్జ్ విధిస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఇంధన సర్దుబాటు ఛార్జ్ విధానం ద్వారా ఇంధన ఖర్చులు, విద్యుత్ కొనుగోలు వ్యయాలలో వచ్చే హెచ్చుతగ్గులను వినియోగదారుల నుంచి తిరిగి రాబట్టుకోనున్నట్లు వివరించారు.కాగా, ఇంధన సర్దుబాటు ఛార్జీ విధానం కింద అదనపు సర్‌ఛార్జ్ విధించనుండటంతో ఉత్తర ప్రదేశ్‌లోని విద్యుత్ వినియోగదారులు అధిక విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో జూన్ నెల నుంచి కరెంట్ బిల్లులు సుమారు పది శాతం మేర పెరుగనున్నాయి. ఈ నేపథ్యంలో

# భారత పర్యటనలో ట్రంప్ కూతురు



**న్యూ ఢిల్లీ :** భారత పర్యటనలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫనీ, శనివారం చారిత్రాత్మక తాజ్ మహల్‌ను సందర్శించారు. భర్త మైఖేల్ బౌలోస్‌తో కలిసి, సుమారు గంట సేపు ఆ కట్టడాన్ని సందర్శించారని అధికారులు తెలిపారు. ఆ సమయంలో ఆ కట్టడాన్ని ఆసక్తిక రంగా వీక్షిస్తూ ప్రాంగణంలోని వివిధ ప్రదేశాల్లో ఫొటోలు దిగారు. అంతేకాకుండా, తాజ్‌మహల్ కట్టడం, దాని చరిత్ర, వాస్తుశిల్పంపై ఎంతో ఆసక్తి చూపారని, నిర్మాణం గురించి అనేక ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారని టూరిస్ట్ గైడ్ రమేశ్ దివాన్ తెలిపారు.స్వామి నారాయణ్ అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించి న టిఫనీదిల్లీ పర్యటనలో భాగంగా ప్రఖ్యాత స్వామి నారాయణ్ అక్షరధామ్ ఆలయాన్ని టిఫనీ సందర్శించారు. ఆలయంలోని శిల్పకళను ఆసక్తిగా తిలకించారు. అలాగే, ఆలయం ఆవరణలోని 108 అడుగుల నీలకంఠ్ వర్ణీ విగ్రహాన్ని సందర్శించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ పర్యటన గురించి ఎక్స్‌లో వేదికగా పోస్ట్ చేశారు. అందులో అక్షరధామ్ ఆలయ సందర్శనలో తన అనుభవాలు అద్భుతమని అభివర్ణించారు. "సంస్కృతి, వారసత్వాన్ని అన్వేషించిన ఒక అందమైన రోజు" అని టిఫనీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు, టిఫనీ పర్యటన వేళ భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ కూడా స్పందించారు. భారత్ పర్యటనకు వచ్చిన టిఫనీ, ఆమె భర్తకు స్వాగతమంటూ ఎక్స్? వేదికగా పోస్ట్? చేశారు.నిఘా పటిష్ఠఇదిలా ఉండగా, టిఫనీ, ఆమె భర్త శనివారం ప్రత్యేక విమానంలో ఆగ్రాలోని ఖేరియా విమానాశ్రయానికి చేరుకు తరం వీరిద్దరూ రాజస్థాన్‌లోని జైసల్మేర్‌కు వెళ్లారు. ఈ నేపథ్యంలో అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు. టిఫనీ సందర్శన నేపథ్యంలో ఒక అమెరికా బృందం ఆగ్రాలో మకాం వేసినట్లు తెలిసింది. అంతేకాదు, టిఫనీ, ఆమె భర్త ఆగ్రా పర్యటన నేఫథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు అధికారులు. ట్రంప్ రెండో భార్య మార్లా కుమార్తె అయిన టిఫనీ భారత్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి కాదు. 2018 ట్రంప్ భారత పర్యటనలో ఉన్నప్పుడు ఆయనతో పాటు టిఫనీ కూడా భారత్‌కు వచ్చారు.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017 ) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111